# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






విజయవాడ | సంపుటి:13 | సంచిక:290 | మంగళవారం | ఏప్రిల్ 01, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# కొలికపూడినా మజాకా...!

## ఆయన రాజీనామా ఓ డ్రామానేనా... కూటమి కి కొరకరాని కొయ్యగా కొలికపూడి



-ప్రతి పక్షంలో నే విపక్షమా...
-మొదటిసారే ఇలా అయితే ఇక ఇదే చివరి సారి కానుందా
-తిరువూరు తిట్ల పురాణం వెనుక ఉన్న తతంగం మేమిటీ
-తప్పు చేస్తే శిక్షించడానికి ఈయనెవరు...
-ఎమ్మెల్యే అయితే ఆయన చెప్పిందే శాసనమా ..
-విజ్ఞులనుకుంటే విచక్షణ కోల్పోతున్నారుగా...
-పేకాటాడటం తప్పే,మహిళ లను కించపరచడం తప్పే...
-అందుకు చట్టం ఉందిగా ఇలా ఎందుకు...
-మట్టి,ఇసుక, బియ్యం మీ పరిధిలోనే దారితప్పుతున్నాయిగా...
-నాడు ఓ తహసీల్దార్ పై యుద్ధమే చేశారు గా...
-ప్రజాస్వామ్య మంటే మీరే అర్థం చెబుతారు
-మరి మీరు ప్రజా స్వామ్యాన్ని అగౌరపరిచేలా ప్రవర్తిస్తున్నారే...
-పట్టుమని పదినెలలకే ఇలా అయితే ఇంకెన్ని నెలలు ఎలా ఉంటాయో గా...
-ఆలోచన చేయండి కొలికపూడి గారు..

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

కొలిక పూడి శ్రీనివాస రావు .ఈ పేరు ఉభయ తెలుగు రాష్ట్రాలకే గాక ప్రపంచంలో ఉన్న తెలుగువారికి పరిచయం అక్కర్లేనిది. ఎందుకంటే 2019 సార్వత్రిక ఎన్నికల్లో నవ్యాంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్ళ నుంచి అలుపెరుగకుండా అనేక వేదికల ద్వారా అమరావతి అభివృద్ధి అనే అజెండాను ఈయన భుజస్కంధాలపై వేసుకుని అప్పటి ప్రభుత్వం పై దుమ్మెత్తిపోశారు. ఒకానొక దశలో మీడియా వేదికగా బిజెపి నేతపై చెప్పేత్తి కొట్టారు.అది ఆనాడు ఆవేదన అనుకున్నారు అందరూ. కానీ అదే ఆవేశం ఇప్పుడు కూడా ఉండటం తో అధిష్టానం ఆలోచన లో పడ్డది.వివేకవంతుడైనా వారికే ఎమ్మెల్యే సీటు ఇచ్చినా ఇంత అవివేకం గా తయారు కావడం దేనికీ అన్న ప్రశ్న అధిష్టానం మనసులో కలచి వేస్తున్నట్లు తెలుస్తోంది.పాలిచ్చే అవును వదులుకుని తన్నే ఎద్దును తెచ్చుకున్నా మా అన్న ధోరణిలో అధిష్టానం ఆలోచన చేస్తోందన్న అపవాదు కూడా కొలికపూడి మూటగట్టుకుంటున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మిగతా 2లో

## మే నెలలో టీడీపీ పండుగ ఈసారి కడపలో మహానాడు...

-ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్
-కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం





చేస్తామని హామీ
-భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలిసికట్టుగా ముందుకుసాగాలని సూచన
-జూన్ నుంచి పార్టీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
-3సార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన

2

## వాడొక తమ్ముడు... వీడొక అన్నయ్యా..

-వీరిద్దరికి చెల్లి ముసుగులో ఉన్న చెల్లి...
-బ్రతుకు బజారులో బడ్డి కొట్టు..
-అందరి బ్రతుకులు బజారులో పెడుతూ..
-కొట్టవే మేమున్నామన్నారు... కొట్టించారు...
-కొట్టించారు కామ్ అయ్యారు
-వాడికే ఉద్యోగం లేదు..ఈ ఉద్యోగం కాపాడతానన్నాడట
-రైలు టిక్కెట్ కే గతిలేదు రైల్వే లో పలుకుబడి ఉందట...
-కులం కేసు పెట్టమని గావు కేకలు వేశారు..
-చిల్లి గవ్వ అడగ్గానే చెల్లా చెదురయ్యారు...
-వీరి చిల్లర బ్రతుకులకే చిల్లరకు గతి లేదు...
-ఓ కుటుంబాన్ని బలి చేశారు.. ఇంకొక కుటుంబం బలి చేయాలనుకున్నారు..
-వీరి కుటుంబాల కోసం ఇంకెన్ని కుటుంబాలు కూలుస్తారో...
-స్పందనకు పోతేనే దిస్తారట...
-వీరి బ్రతుకులకే స్పందన లేదు...
-వీరికి స్పందించే వారెవరు.
-ఫోన్ లో సొల్లు చెప్పి ఫోన్ పే చేయించుకున్నంత సులువు కాదుగా
-వీరి పాపపు బ్రతుకులకు మూల్యం తప్పదా...!
-ఏమిటా పాపపు పనులు...
-ఎవరా పాపులు...



వచ్చే సంచికలో..



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వాన్ గార్డ్ సంస్థ సీఈవో, ప్రతినిధులు

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి




-చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి
-పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్ చేశారని వ్యాఖ్య
-రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. సంపద సృష్టిస్తామని చంద్రబాబు చెప్పారని... ఈ తొమ్మిది నెలల పాలనలో ఎంత సంపద సృష్టించారో చెప్పాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోని పథకాలకు కూడా పాతర వేశారని మండిపడ్డారు.

మిగతా 2లో

## వీడొక ప్రేమికుడంట...?



-ప్రేమ ముసుగులో ఫోటోలు తీయడం వీడి అలవాటు..
-ఫోటోలు చూపించి పరువు తీయడం వీడి నైజం..
-వీడొక ఛీఫ్...చేసేది చీఫ్ పనులు..
-భావ అంటూనే భావ భార్యను బజారు పాలు చేయడం ..
-వ్యాపారంలో వాటా ఇస్తే...సంసారంలో వాటా తీసుకున్నాడు ..
-ఆ వాటా వివరాలు వాట్సప్ లో పెట్టుకుని...
-వీడి వివాహం ప్రేమ వివాహమే...
-కానీ వీడొక ఉన్మాది....ప్రేమోన్మాది...

2

-వీడి ప్రేమ మాత్రమే పవిత్రమంటూ చేసేదంత అపవిత్రం...
-వీడు చెప్పేది సుద్దపూస మాటకు... చేసేది అశుద్ధం తినే పనులు ..
-వీడి ఇంట్లో ఐదు లక్షల జీతం వస్తున్నా ఐదు వందలు కూడా అడుక్కోవడం అలవాటు ..
-మందు బాటిల్ కోసం ఎంతకయిన దిగజారడం...
-వీడి కామం తెలిసి కన్న కూతురు కుడా కాండ్రించి ఉమ్మేసినా...
-ఛాలెంజింగ్ అంటూ చెప్పు దెబ్బలు తిన్నా...
-మీరా ను ముంచి నాయకితో నాలుగు తన్నులు తిన్నా...
-వీడి బ్రతుకు మారకపోయే... వీడూ మారకపోయే...
-వీడి ప్రేమను నమ్మి పై లోకాలకు పోయే ఓ పడతి
-ఏ దానికోసం అన్ని తప్పులు చేసాడో అక్కడే పుట్టెను పుండు...
-వీడి పాపం పుండు రూపంలో వేంటాడుతుంటే...
-పౌడర్ పూసుకుంటుంటే...

ప్రజాభూమి

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి

మొదటిపేజీ తరువాయి

పీ4 పేరుతో రాష్ట్ర ప్రజలందరినీ చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశారని చెప్పారు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ సీట్లను డబ్బున్నోళ్లకు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు, పోర్టులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో 58 కార్పొరేషన్లను ప్రైవేటు పరం చేసిన ఘనత చంద్రబాబుదని చెప్పారు. పీ4 పేరుతో డబ్బులు ఉన్నవాళ్లని, బడా బాబుల్ని వేదికపై కూర్చోబెడుతున్నారని అన్నారు. గతంలో జన్మభూమి, శ్రమదానం అని ప్రచారం చేసుకున్న చంద్రబాబు... ఇప్పుడు పీ4 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయని... ఒకటి చంద్రబాబుది, మరొకటి పవన్ కల్యాణ్ దని అంబటి దుయ్యబట్టారు. పుట్టినప్పటి నుంచి చంద్రబాబు చేసినవన్నీ తప్పులేనని అన్నారు. ఎన్టీఆర్ దగ్గర పని చేసి... ఆయన పని పూర్తి చేశారని విమర్శించారు. లోకేశ్ లాంటి అసమర్థుడిని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# కొలికపూడినా మజాకా...!

మొదటిపేజీ తరువాయి

ఎందుకిలా అని వివరాల్లోకి వెళితే కూటమి భాగస్వామ్యం లో టీడీపీ తరపున తిరువూరు నుంచి గెలిచారు కొలికపూడి.గెలిచిన తొలినాళ్లలో నే జేసీబీ ఎక్కి అక్రమ నిర్మాణాలు అంటూ స్వయంగా కూల్చివేయడం జరిగింది. ఆ తరువాత నియోజకవర్గ పరిధిలో రేషన్ మాఫియా లారీలను అపుతున్నారని పలువురు యూట్యూబర్లను అరెస్ట్ చేయించడం జరిగింది. ఆతరువాత తిరువూరు నుంచి తరలిస్తున్న అక్రమరేషన్ లారీలను ఏ కొండూరు వద్ద ఆపిన కొంతమంది యూట్యూబర్లను కొట్టిన సంఘటన వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తాయి. ఆ తరువాత క్వారీ తవ్వకాలపై ఓ దిన పత్రిక (ప్రజా భూమి కాదు) కథనాలను ప్రచురించిందని నోరుపారేసుకోవడం సంచలనం గా మారింది.ఇక ఓ సర్పంచ్ పేకాట లో దొరికాడని నానా భూతులు మాట్లాడటం ఆ సర్పంచ్ భార్య ఆత్మహత్య యత్నం చేయడం పెనుదుమారం రేపింది. తిరువూరు అభివృద్ధి కి పత్రికా కథనాలే కారణమని అనడం ఒక విదంగా చాలా హాస్యాస్పద విషయంగా నాడు మారింది.ఎందుకంటే పత్రికా కథనాలలో క్వారీ తవ్వకాలపై తప్పుడు రాతలు రాసారని ఒక వైపు అంటూనే ఇంకో వైపు తహసీల్దార్ కు పిర్యాదులు ఇస్తుంటే అభివృద్ధి ఆగిపోతుం దని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడం ఆ తహసిల్దార్ పై ఆయనే కలెక్టర్ కు పిర్యాదు చేసి బదిలీ కూడా చేయించడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడితే అది సమాజ విరుద్ధం అవుతుందని ఆయన ఆవేదన చెందడం లో అర్థం ఉంది.కానీ సర్పంచ్ పేకాట ఆడితే,క్వారీ తవ్వకాలపై వార్తలు రాస్తే అభివృద్ధి ఆగిపోయిందని అనడం ప్రజలు ఫక్కున నవ్వుకున్నారు.పోనీ ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీ కాదుగా అమ్మో వార్తలు వస్తే అధికార పార్టీ వారు అడ్డుకుని రాద్ధాంతం చేసి ఇబ్బందులు పెడతారు అనుకోవచ్చు.ఇక్కడ విచిత్రమేమిటంటే ఎమ్మెల్యే అధికార పార్టీనే అధికారులు కూడా ప్రభుత్వ ఆదేశాలు పాటించి తీరాల్సిందే.మరి అభివృద్ధి కి ఎక్కడ విఘాతం కలుగుతుందని అందరు కూడా ఆలోచన లో పడ్డారు. తిరువూరు రేషన్ డాన్ పరాయి జిల్లా నుంచి వచ్చి గత మంత్రి జోగి అనుచరిడిగా ఉంటూ పగలు రాత్రి లేకుండా అక్రమ రవాణా చేస్తుంటే అన్నామో రామచంద్ర అని మొత్తుకుంటుంటే కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా కొన్ని రోజులు ఆగినా ఆ తరువాత యదారాజ తదాప్రజా గా అన్నట్లు లారీలు జోరుగా తిరుగుతున్నా వారికే మద్దతు పలికినట్లుగా ఇప్పటికి పుకార్లు షికార్లు చేస్తున్నాయి. .అందుకు నిదర్శనం ఆనాడు ఇబ్రహీంపట్నం పోలీసులు సీజ్ చేసిన లారీలే.ఆ తరువాత ఏ కొండూరు ,కంచికచర్ల పోలీసులు పట్టుకున్న లారీలు సాక్ష్యం. ఇవన్నీ కూడా తిరువూరు పరిధిలో నుంచి వస్తున్న అక్రమ రేషన్ బియ్యమే నన్న ఆరోపణలు వినిపించాయి..ఇలాంటి వాటిపై ఉక్కుపాదం మోపాల్సిన ఎమ్మెల్యే ప్రజాక్షేత్రం లో ఇలా మాట్లాడటం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న ఉత్పన్నమయింది.దీనిపై ఆనాడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ తో కూడిన టీడీపీ బృందం నియోజకవర్గ పరిధిలో చర్చలు జరిపి సమస్య ఉత్పన్నం కాకుండా సర్దుబాటు చేశారు.మళ్లీ ఇప్పుడు మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డి విషయంలో ఏకంగా రాజీనామా చేస్తానని హుకుం జారీ చేసి అధిష్టానం కు అల్టిమేటం ఇవ్వడం తో అధినాయకుడు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ఉన్న 1745 నియోజకవర్గాల లో 135 మంది ఉన్న టీడీపీ శాసన సభ్యులలో కేవలం ఒక తిరువూరు ఎమ్మెల్యే తీరు పార్టీకి చెడ్డ పేరు తెచ్చిపెడుతోందన్న భావన లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బహిరంగంగానే ఓ మహిళా తనను అత్యాచారం చేశాడని కేసు పెట్టి దేశం మొత్తం సంచలనం గా మారిన సత్యవేడు నియోజకవర్గ పరిధిలో కూడా ఇలాంటి తల నొప్పుల పార్టెకి రాలేదు.కానీ తిరువూరు నియోజకవర్గ పరిధిలో అక్రమ మైనింగ్,ఇసుక, పిడిఎస్ రైస్ ల దందాలో వాటాల దగ్గర తేడాలు వచ్చి ఇలా జరుగుతు న్నాయా అన్న అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు కొందరు పార్టీ నాయకులు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటి ఉందనేది జగమెరిగిన సత్యం.స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుంచి బడుగు బలహీన వర్గాలకు చెందినవారు రాజకీయాలలో ఏ పదవిలో ఉన్న అగ్రవర్ణ కులస్తుల ఆధిపత్యమే అక్కడ చెల్లుబాటు కావడం సర్వసాధారణం అన్న విషయం అందరికి తెలిసిందే.దీనిని దృష్టిలో ఉంచుకుని అందరిలో మెలిగిన నాయకుడే చివరికి రాణిస్తాడన్నది తెలుసుకోగలిగితే ఆ నాయకుడు మనుగడ సాధిస్తారన్నది నిత్యాసత్యం.ఈ నేపధ్యంలో కొలికపూడి కథకు ముగింపు ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఏపీ రాజకీయాలలో హాట్ టాఫిక్.

# వీడొక ప్రేమికుడంట...?

(ఇది ఒక కథ)

ప్రేమ అనేది ఒక వ్యక్తి, జంతువు, లేదా వస్తువు పట్ల బలమైన ఆకర్షణ మరియు భావోద్వేగ అనుబంధం యొక్క భావన, ఇది అనేక రూపాల్లో వ్యక్తీకరించబడుతుంది, ఇది అత్యంత ఉన్నతమైన ధర్మం లేదా మంచి అలవాటు లేదా లోతైన వ్యక్తుల మధ్య అనురాగం నుండి సరళమైన ఆనందం వరకు బలమైన మరియు సానుకూల భావోద్వేగ మరియు మానసిక స్థితులను కలిగి ఉంటుంది. ఇది తల్లిదండ్రులు, పిల్లలు, స్నేహితులు, లేదా భాగస్వామి పట్ల ఉండే ప్రేమగా ఉండవచ్చు. మన పెంపుడు జంతువుల పట్ల ఉండే మమత, ఆప్యాయతగా ఉండవచ్చు. మనకు ఇష్టమైన వస్తువుల పట్ల ఉండే మక్కువగా ఉండవచ్చు. ప్రకృతిని, దాని అందాలను, దాని సృష్టించిన జీవరాసులను ప్రేమించడంగా ఉండవచ్చు. ఇది ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా, కేవలం ఇతరుల శ్రేయస్సు కోరుకోవడం, వారికి సహాయం చేయాలనే కోరికతో చేసే పని. ప్రేమలో ఆకర్షణ అనేది ఒక ముఖ్యమైన అంశం, ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఆకర్షణ ద్వారా ఏర్పడుతుంది. ప్రేమలో ఆప్యాయత అనేది ఒక ముఖ్యమైన అంశం, ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే అనుబంధం ద్వారా ఏర్పడుతుంది. ప్రేమలో సహనం అనేది ఒక ముఖ్యమైన అంశం, ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే సంబంధం బాగుండటానికి సహాయపడుతుంది. ప్రేమలో నమ్మకం అనేది ఒక ముఖ్యమైన అంశం, ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే సంబంధం బలంగా ఉండటానికి సహాయపడుతుంది. ప్రేమలో సానుభూతి అనేది ఒక ముఖ్యమైన అంశం, ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే సంబంధం లోతైనదిగా ఉండటానికి సహాయపడుతుంది. ప్రేమ అంటే ప్రేమించినవాడు లేకుండా జీవించ లేని దశ. అప్పుడు రతి ఉంది, ఇందులో ప్రియమైనవారితో కలిసి జీవించడం ఉంటుంది. చివరగా, శృంగార ప్రియమైన వారితో ఉల్లాసభరితమైన పరస్పర చర్యను సూచిస్తుంది. కామ ప్రారంభంలో కోరిక మరియు కోరికను సూచిస్తుంది ఇది అసలైన ప్రేమకు అర్థం. ఇలాంటి పవిత్రమైన ప్రేమ ముసుగువేసుకుని ఓ కామందుడు వాడి కోరికల కోసం చేసిన కక్కుర్తి పనులతో ఎందరు కన్న తల్లులు కళంకితులుగా మారి పోతున్నారో తెలిస్తే ఈ కామందుడికి కఠిన మైన శిక్ష పడక పోదా అన్న ఆవేదనలో ఉన్నారు వీడి వల్ల బజారు పాలు కాబడుతున్న కొందరు తల్లులు. కామాతురాణాం నభయం నలజ్జ అన్న తీరుగా వీడు తీరు ఉంటూ ప్రేమ అన్న ముసుగు తెరలో చేస్తున్న పాపాలకు లెక్క లేకుండా పోతుంది. ఒక స్నేహితుడు వీడి పోరంబోకు మాటలు నమ్మి వ్యాపారంలో వాటా ఇస్తే ఆ స్నేహితుడు లేని సమయం చూసి స్నేహితుడు సంసారాలో వాటా పుచ్చుకుని ఫోటోలు తీసుకుని లక్షలు గుంజుకుని కార్ వాష్ షెడ్ లు ఇల్లులు కట్టుకుని ఇల్లాలకు కూడా ఇలాంటి వాడినా నేను ప్రేమించి పెళ్లాడిందని పోతున్న పరువు కోసం తన మనస్సును నిగ్రహించుకుని ప్రయాణం సాగిస్తున్న దుస్థితి వీడి కొంపలో ఉంటే వీడు మాత్రం కూలిపోయే కోటలో క్వార్టర్ మందు కోసం కన్న తల్లి కూడా కించపడి కుమిలి పోయేలా కారుకూతలు కూస్తుంటే ఆ కూలిపోయే కోటకు రారాజు లాగా ఫోజులు కొట్టే వాడు సునకానందం పొందుతూ నీచ బ్రతుకు బతుకున్నారు. ఇలాంటివి ఎంతో కాలంగా సాగుతూనే ఉన్న ఎందరు తల్లులు వీడి వల్ల వారి జీవితాలు తలకిందులు చేసుకున్న ఏమి చేయని స్థితిలో ఉండిపోతే ఒక తల్లి వీడి మాయ ముంచి బైటికి వచ్చి వీడి బ్రతుకు బట్ట బైలు చేయగా ఒక్కొక్కటిగా బైటికి వస్తుంటే బరువెక్కిన హృదయాలు సేద తీరుతున్నాయి.భగవంతుడు వీడికి ఛీఫ్ స్థాయి ఇస్తే వీడు పనిచేసే చోట కూడా చీఫ్ గడిలాగా వ్యవహరించి మీరా కుటుంబాన్ని ముంచేసాడు.వీడి నకిలీ ప్రేమలో పడి జీవితం నాశనం చేసుకుని ఇలాంటి వేదవలు నాశనం కాక పోరా అంటూ తనలో తానే నలిగి పోతుంది. ఇలా ఉంటూ వీడొక చాలెంజింగ్ గా మారి చెల్లిని కూడా చెలి గా చూస్తూ బావా అంటూనే బావకు భార్య అయ్యే ఆవిడతో అక్రమ సంబంధం ఉందని కోటగది లో కూర్చుని కల్లుతాగిన కోతిలా తాగి వాగుతుంటే సిగ్గులేని వెదవలు నిస్సిగ్గుగా వాటిని ఫోనులో ఇతరులకు వినిపిస్తూ వికృతానందం పొందుతూ మళ్ళీ వీడి ముందుకోసం వీడొక మహారాజులాగ పోగుడుతూ పబ్బం గడుపుకుంటుంటే వీరి గబ్బు బ్రతుకులు ఎన్నడురా మారెదని గుండెల్లో బాధను మోస్తున్న వారు గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నారు ఇలానే కాకుండా వీడేంత పనికిమాలిన వాడంటే వీడి కుటుంబం మొత్తం లక్షలు సంపాది స్తుంటే ప్రేమ అనే వ్యామోహం లోకి దింపి ఐదు వందలు కూడా లేవని అడుక్కునే వాడిలా నటిస్తూ వీధికో బిల్డింగ్ కొనుగోలు చేసినా ఆ ఆస్తులను అనుభవిస్తున్న కన్న కూతురు కూడా వీడి కామం కోసం దాచిన చాటింగ్ లు ,అమ్మాయిలు ఫోటోలు చూసి అసహ్యంగా చూసిన వీడి బ్రతుకు లో మార్పు రాక పోయెను. ఇలా తప్పులు చేసి కొన్ని కుటుంబాల కు కొట్లాట పెడితే ఆఖరికి కోట్టుకునే స్థాయికి తెచ్చి నడి బజారులో ఆ కుటుంబాలను నిలబెట్టడం కాకుండా మళ్లీ వీడి నటనతో ఓ కుటుంబం పొట్టకొట్టేందుకు ఇంకొక కుటుంబాని రెచ్చగొట్టగా దేవుడి దయతో ఓ పెద్ద ప్రమాదం తప్పి పోయింది. ఇవన్నీ చేసిన వీడు మాట్లాడే మాటలు సుద్దపూస లాగా ఉంటే చేసే పనులు అశుద్ధం తినే వారి లాగా ఉంటున్నాయి. ఇలా చేసిన క్రమంలో రెండు సార్లు వీడి బ్రతుకు బస్టాండ్ కాకుండా కాపాడిన వారిపై కూడా కారు కూతలు కూసిన వీడికి ఏదానికోసం ప్రాకులాడి పైశాచికత్వం పొందుతున్నాడో అక్కడే పుండు పుట్టిన వీడి పాపపు బ్రతుకు మారక పోదా అని ఈ పాడులోకం ఎదురు చూస్తుంది.ఇది ఓ ఆడదాని ఆవేదన... ఇంకా ఉంది ...

**ఈ కథ ఆరంభం మాత్రమే ...అంతం కాదు..**

## మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు పిచ్చి పనులకు పాల్పడుతున్నారు




ప్రజాభూమి పలాస:

మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు పిచ్చి పనులకు పాల్పడ్డారని వజ్రపుకొత్తూరు సీఐ తిరుపతిరావు అన్నారు. జిల్లాలో వరుసగా గ్రామంలో ఉన్న హిందూ ఆలయాలపై గోడలపై అన్యమత ప్రచారం మరియు వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం ఆయన పూండి గోవిందపురం గ్రామంలో ఉన్న శివాలయాన్ని మరియు అయ్యప్ప ఆలయాన్ని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు తో కలిసి అయిన ఆలయాలను పరిశీలించి. ఆలయాల అభివృద్ధి కమిటీలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రతి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మా సర్పంచ్ సీపాన గోపి, కో ఆప్షన్ సభ్యులు గొరకల విఘ్నేష్, ఎస్. ఎమ్. సి చైర్మన్ శ్రీను, మెట్ట నారాయణ, కొంచాడ ధర్మారావు, కుమ్మరి రాజారావు, ఆలయ అర్చకులు, కర్ని సంతు తరితరులు ఉన్నారు




## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వాన్ గార్డ్ సంస్థ సీఈవో, ప్రతినిధులు

**-హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వాన్ గార్డ్ సీఈవో వెల్లడి**

**-దేశంలోనే తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు వెల్లడి**

**-2,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్న సీఈవో**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వాన్ గార్డ్ సంస్థ సీఈవో సమావేశమయ్యారు. అనంతరం సీఈవో మరియు కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంట ర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే దాదాపు 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏఐ, డేటా సెంటర్, మొబైల్ ఇంజినీరింగ్ రంగాల్లో



నిపుణులకు తమ సంస్థల్లో అవకాశాలు లభిస్తాయని వాన్ గార్డ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకర విధానాల వల్లే హైదరాబాద్‌ను ఎంచుకున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా, అన్ని రంగాల నిపుణులు హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్నారని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ కేపబులిటీ సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దు తామని హామీ ఇచ్చారు.

# మే నెలలో టీడీపీ పండుగ...ఈసారి కడపలో మహానాడు...

ప్రజాభూమిప్రతినిధి,అచ్యుతాపురం

యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెన్షన్లు, అన్నక్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్టీపీసీ, బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాథలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళతాయని, ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఇటీవల నేను డిల్లీలో ఒక ఫంక్షన్ కు వెళ్లాను. అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. మేం 5 లక్షలు కూడా చేయలేకపోతున్నాం, మీరు కోటి సభ్యత్వాలు ఎలా చేశారని అడిగారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్. యలమంచిలి నియోజకవర్గంలో 41 వేల సభ్యత్వాలు నమోదు చేసినందుకు అభినందనలు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారి వివరాలను ఆన్ లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం. ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం. కష్టపడి పార్టీకోసం పనిచేయండి. ప్రస్తుత మన ప్రభుత్వం ఐదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. అధైర్యపడవద్దు అని లోకేశ్ చెప్పారు.

అలకలు మాని పార్టీ కోసం పనిచేయండి...

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తి చేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి.

ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం...

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నాం. గ్రామ స్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్ బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారు. ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హోంమంత్రి అనితపై కూడా 23 కేసులు ఉన్నాయి. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు. ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి బాబు గారు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు. పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈరోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు. కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి. పరిష్కరించుకొని ముందుకు సాగాలి.

ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి...

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్. కేడర్ కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగా పరిష్కరించరించగలిగిన సమస్యలను స్థానికంగా పరిష్కరించేందుకు చొరవచూపాలి. మే నెల నుంచి ప్రతిరోజూ 300 మందికి చొప్పున పార్టీ కేడర్ కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు అయింది. మరో రెండు నెలల్లో మహానాడు నిర్వహించుకోబోతున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్ చార్జి ప్రతి వారం కూర్చుని మాట్లాడుకోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలి అని మంత్రి లోకేశ్ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి అభినందించారు. సభ్యత్వం, మన టీడీపీ, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం...

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. వైసీపీ సర్పంచ్ లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్ కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని విన్నవించారు. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేశ్ కార్యకర్తలను సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్,



# నర్సిపూడి - సంధిపూడి ఆర్ అండ్ బి రోడ్డుకు మహర్దశ
## రెండు పొరల రోడ్డు నిర్మాణానికి రూ.5 కోట్లు
## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి కొత్తపేట



కొత్తపేట నియోజవర్గం ఆలమూరు మండలం నర్సిపూడి నుండి సంధిపూడి వరకు గల ఆర్ అండ్ బి రోడ్ కు మహర్దశ రానుంది. అద్వానంగా ఉన్న ఈ రోడ్డు ను పునః నిర్మించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రభుత్వానికి నివేదించడంతో ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కడియం-వెదురుమూడి రోడ్లులో గల 10 వ నెంబరు కిలోమీటరు రాయి(నర్సిపూడి) నుంచి 23.880 కిలోమీటరు రాయి(సంధిపూడి) వరకూ అంటే 13.88 కిలోమీటర్ల దూరంలో రెండు పొరలతో బిటి రోడ్డు నిర్మాణం చేపడతారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే నర్సిపూడి గ్రామస్తులతో పాటు నవాబుపేట, పెనికేరు, కలవచర్ల,కొత్తూరు సెంటర్, చింతలూరు, పెద్దపళ్ల,పినపళ్ళ,సంధిపూడి గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అంతేగాక కొత్తపేట, మండపేట, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాల ప్రయాణికులకు కూడా ఎంతో అనువుగా మారనుంది.త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

# కోడిపందాలు జూదాలపై ఉక్కు బాదం మోపుతున్న ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు



జిల్లా ఎస్పీ జి . బిందు మాధవ్ జిల్లాలో ఎక్కడ ఎటువంటి కోడిపందాలు, గుండాటలు, పేకాటలు, క్రికెట్ బెట్టింగులు, బొమ్మబోరుసు, కోత బంతి లాంటి జూద క్రీడలకు ఎవరు పాల్పడిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఉగాది, రంజాన్ పండగ సందర్భంగా పండగను పురస్కరించు కొని జూద క్రీడలకు పాల్పడిన వ్యక్తులపై కేసుల నమోదు చేయడమైనది. ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామ శివారున కొంతమంది వ్యక్తులు కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం ఆమె సిబ్బంది కలిపి అక్కడికి వెళ్లి రైడ్ చేయగా అక్కడ కోడిపందాలు ఆడుతున్న 10 మంది వ్యక్తులని, 3 కోడిపుంజుని, రెండు కత్తులని వారి వద్ద నుండి 2250 రూపాయలు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసారు. వారిని ప్రతిపాడు కోర్టు సోమవారం హాజరపరిచినట్లు ఎస్సై లక్ష్మీకాంతం తెలిపారు.

# సహనం..దాతృత్వం..రంజాన్ నేర్పే గుణపాఠం...
## మండపేట లో ఘనంగా ఈదుల్ ఫితర్ వేడుకలు.






ప్రజా భూమి మండపేట

ఆకలి దప్పిక తో తమ తోటి పేదల ఆకలి నీ తెలుసుకొని వారి కడుపు నింపేలా ముస్లిం ల్లో దాతృత్వం, సహాయ గుణగణాలు పెంపొందించడమే రంజాన్ ఉపవాస దీక్షలు ముఖ్య ఉద్దేశ్యమని మండపేట హానఫి అహలే సున్నత్ వల్ జమాత్ జామియా మస్జిద్ ఇమామ్ గులాం మొహమ్మద్ మూర్షిద్ రజ్వీ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.మండపేట లో సోమవారం రంజాన్ పండుగ ఈదుల్ ఫితర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలవ పువ్వు సెంటర్ లోని జామియా మస్జిద్ లో పండుగ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండపేట గాంధీ నగర్ లోని అమీనా మస్జిద్, సైదల్లి పేట లోని మస్జిద్ హంజా, విజయలక్ష్మి నగర్ లోని అక్సా మస్జిద్ ముస్లిం లు స్థానిక గాంధీనగర్ రైతు బజార్ వద్ద గల ముస్లిం షాది ఖానా వద్ద రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జామియా మస్జిద్ లో జరిగిన ప్రార్థనల్లో ఇమామ్ గులాం మొహమ్మద్ మూర్షిద్ రజ్వీ ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ ఉపవాస దీక్షలు నెల రోజుల శిక్షణ అన్నారు. ఏడాదంతా ఇదే తరహా లో ఆధ్యాత్మిక జీవితం గడపాలని పేర్కొన్నారు.సమాజం లో అణగారిన వర్గాల కోసం మహనీయ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు జీవితాంతం పాటు పడ్డారని పేర్కొన్నారు. అల్లాహ్ మార్గం లో దానం చేయడాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. పాలస్తీనా బాధితుల కోసం ప్రార్థనలు చేశారు. దేశం లో శాంతి సౌభ్యలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రార్థన చేశారు. అత్యధిక సంఖ్యలో ముస్లిం లు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం తమ పూర్వీకుల సమాధుల వద్ద పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం లు అధికంగా గాంధీనగర్, రావులపేట, సైదల్లి పేట లలో పండుగ సందడి నెలకొంది. ముస్లిం లు హిందువులకు సేమియా పంపిణీ చేసి మత సామరస్యాన్ని చాటారు.

# డ్వాక్రా మహిళలు ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారించాలి.

ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం లోని డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారించాలని వెలుగు ఏపీఎం, ఎస్ వేదకుమారి పిలుపునిచ్చారు. సోమవారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో జగపతినగరం క్లస్టర్ మహిళా ఎన్యుమేటర్స్ కి, సోమవారం క్లస్టర్ ఎన్యూ మేటర్స్ కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను, గెద్దనాపల్లి క్లస్టర్ ఎన్యూమేటర్స్ కి గెద్దనాపల్లి రామాలయంలోనూ వార్షిక రుణ, జీవనోపాదుల ప్రణాళిక మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి 5 సంఘాలకు 1మహిళా ఎన్యూమేటర్ చొప్పున 2092 సంఘాలకు 418 మంది ఎంపిక చేసారు. ఎంపికైన ఎన్యూమెటర్ లు ప్రతి సంఘం లోని సభ్యురాలు నెలవారి ఆర్థిక అవసరములు గుర్తించి సెర్ప్,ఎస్.హెచ్. జి యాప్ లో డేటా సబ్మిట్ చేయడం జరుగుతుందన్నారు.ఆయా శిక్షణా కార్యక్రమాల్లో సి సి లు, ఎన్ బుల్లియ్య, ఎన్ శాంత, వై లోవ రాజు, కె సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేలా కార్యాచరణ
### ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ చర్చలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సోమవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్(%=×చీూ%)తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్ధత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

# మునాంబం సహా భూ సమస్యలకు వక్ఫ్ చట్ట సవరణ శాశ్వత పరిష్కారాన్ని అందించాలి:

**సీబీసీఐ న్యూఢిల్లీ:** 2025 %-% ప్రస్తుత కేంద్ర వక్ఫ్ చట్టంలోని కొన్ని నిబంధనలు రాజ్యాంగానికి మరియు దేశ లౌకిక ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయన్నది వాస్తవం. కేరళలోని మునాంబం ప్రాంతంలోని 600 కంటే ఎక్కువ కుటుంబాల పూర్వీకుల నివాస ఆస్తులను వక్ఫ్ భూమిగా ప్రకటించడానికి వక్ఫ్ బోర్డు ఈ నిబంధనలను అమలు చేసింది. గత మూడు సంవత్సరాలుగా, ఈ సమస్య సంక్లిష్టమైన చట్టపరమైన వివాదంగా మారింది. చట్టపరమైన సవరణ మాత్రమే శాశ్వత పరిష్కారాన్ని అందించగలదనేది వాస్తవం, మరియు దీనిని ప్రజాప్రతినిధులు గుర్తించాలి.వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నందున, ఈ సమస్యపై నిష్పాక్షికమైన మరియు నిర్మాణాత్మక విధానాన్ని అవలంబించాలని సీబీసీఐ రాజకీయ పార్టీలు మరియు శాసన సభ్యులను కోరుతోంది. మునాంబం ప్రజలకు భూమిపై నిజమైన యాజమాన్యాన్ని పూర్తిగా పునరుద్ధరించాలి. భారత రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఉన్న ఏవైనా నిబంధనలు లేదా చట్టాలను సవరించాలి. అలాగే అదే సమయంలో, రాజ్యాంగం హామీ ఇచ్చిన మతపరమైన మైనారిటీల హక్కులను సైతం కాపాడాలి.

# జిల్లాలో 2,28,813 పెన్షన్లకు రూ. 98.11 కోట్లు విడుదల

**- పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి**

**- క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారుసోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో.. స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. మంగళవారం ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని.. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా పనిప్రాంతం.. తదితర కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

టెలికాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవన ప్రమాణాలను పెంచే బాధ్యత ప్రభుత్వానిది

**- దీని నుంచి తప్పుకున్నందుకే చంద్రబాబు పీ4 హంగామా**

**- సంపన్నులదే ఆ బాధ్యత అంటూ కొత్త డ్రామాలు**

**- సూపర్ సిక్స్ గురించి ప్రశ్నిస్తే... పీ4 అంటూ కొత్త పల్లవి**

**- జీవితాంతం సీఎం చంద్రబాబు కోసం సేవ చేస్తానన్న పవన్**

**- పప్పురాజా లోకేష్ నుంచి ప్రతినెలా ప్యాకేజీరాజా పవన్‌కు వాటాలు**

**: మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్**

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు:

కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'పీ4-జీరో పావర్టీ' కార్యక్రమం చంద్రబాబు తాజా అతిపెద్ద పబ్లిసిటీ స్టంట్ అని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శి-బంగారుకుటుంబంలో మార్గదర్శి అంటే రామోజీరావుకు చెందిన ఆర్థిక నేరాలతో కోర్ట్ కేసులు ఎదుర్కొంటున్న సంస్థే గుర్తుకు వస్తోందని అన్నారు. అలాగే ఈ రాష్ట్రంలో ప్రజలను దోచుకుని బాగుపడుతున్న బంగారు కుటుంబాలు ఏవయ్యా అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల కుటుంబాలే జ్ఞాపకం వస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...ఉగాది రోజు చాలా ఆర్భాటంగా శాసనసభ సమీపంలో పీ4-జీరో పావర్టీ, 'మార్గదర్శీ-బంగారు కుటుంబం' పేరుతో సీఎం చంద్రబాబు సుదీర్ఘమైన సమావేశం నిర్వహించారు. పీ4 కాన్సెప్ట్ అద్భుతమైనదని, ఏపీలో పేదరిక నిర్మూలకు ఇది దోహదపడుతుందని, ఇది తన ఆలోచనల నుంచే పుట్టిందని చంద్రబాబు చెప్పుకున్నారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు రోడ్లపై కొత్త టోల్‌గేట్లు పెడుతున్నారు. ప్రభుత్వరంగంలో నిర్వహించాల్సిన మెడికల్ కాలేజీలను, గ్రామీణ రహదారులను కూడా పీ4 పేరుతో ప్రైవేటీకరిస్తున్నారు. వీటి ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తామని చెబుతున్నారు. గతంలో ఉమ్మడి ఏపీలో 58 ప్రభుత్వరంగ కార్పోరేషన్‌లను ప్రైవేటీకరించిన ఘనత చంద్రబాబుదే. మొత్తం వ్యవస్థను ప్రైవేటీకరించాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు పాలన సాగుతోంది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అన్నారు. సంపదను సృష్టించి పేదలకు పంచుతాను అన్నారు. పదినెలలు అవుతోంది, సంపద సృష్టి లేదు, ఇప్పుడు ధనవంతులను తీసుకువచ్చి, వారిని పేదలకు మీ సంపదను పంచండి అని చెబుతున్నాడు. పేదరిక నిర్మూలన చేయాల్సిన బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకుంటోంది. పేదరిక నిర్మూలన అంటే ఆ ప్రాంత ప్రజల జీవనోపాధులను మెరుగుపరచడం, ఉచిత విద్య, వైద్యం, వారికి పని కల్పించడం. ఇటువంటి బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. దీనిని గత ప్రభుత్వంలో వైయస్ జగన్ గారు అమలు చేసి చూపించారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు. ప్రభుత్వం ఎంతో బాధ్యతగా పేదలను ఆర్థిక స్వావలంభన దిశగా నడిపించే కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారే తప్ప చంద్రబాబులా ఆ బాధ్యత నుంచి పారిపోయే కార్యక్రమం చేయలేదు.

- ప్రతిసారీ ప్రచార స్టంట్‌లతో చంద్రబాబు డ్రామాలు

చంద్రబాబు తాజా కాన్సెప్ట్ ప్రకారం పేదలను ఆదుకోవడం ప్రైవేటు వ్యక్తుల బాధ్యత. దీనికోసమే మెగా కృష్ణారెడ్డి, గ్రీన్‌కో వంటి సంస్థలను నిర్వహిస్తున్న చలమలశెట్టి సునీల్, సజ్జన్ గోయంకా వంటి పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్‌లను తీసుకువచ్చి వేదికపైన కూర్చోబెట్టారు. వీరిద్వారా రాష్ట్రంలోని ప్రజలను బంగారు కుటుంబాలుగా తయారు చేస్తానంటూ ప్రకటించారు. పేదలకు ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తుందని ఆశించి కూటమి పార్టీలకు ఓట్లు వేస్తే, వారిని నట్టేట ముంచుతున్నారు.

చంద్రబాబు తొలిసారి సీఎం అయినప్పుడు పబ్లిసిటీ స్టంట్‌ను ప్రకటించడం, దానిని పెద్ద ఎత్తున ఎల్లో మీడియా ద్వారా ప్రచారం చేయడం చేశారు. ఆయన తొలిసారి సీఎం అయిన తరువాత ఆకస్మిక తనిఖీలంటూ హంగామా చేశారు. దానివల్ల ఏదైనా ఆయన పాలనలో సాధించారా అనిచూస్తే శూన్యం. తరువాత ప్రజల వద్దకు పాలన అంటూ మరో కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చారు. ఆ తరువాత శ్రమదానం అంటూ హటావుడి చేశారు. ఆ తరువాత జన్మభూమి అంటూ మరో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రచారంలోకి తీసుకువచ్చారు. మళ్ళీ దత్తత గ్రామాలు అంటూ అందరినీ ప్రోత్సహించారు. ఎన్ని దత్తత గ్రామాల్లో నిజమైన అభివృద్ధి జరిగిందో చూపించాలి.

- లోకేష్‌ను సీఎం చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం

తాజాగా చంద్రబాబు మాట్లాడుతూ నీతీనిజాయితీలతో పనిచేయాలని, తాను ఎన్టీ రామారావు వద్ద క్రమశిక్షణతో పనిచేశానని చెప్పుకున్నారు. చంద్రబాబు ఇందిరాగాంధీ వద్ద ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేశారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి అధికారాన్ని దక్కించుకున్నాడే తప్ప ఆయన ఎన్టీఆర్ వద్ద ఎప్పుడు పనిచేశాడు? ఎక్కడ క్రమశిక్షణను నేర్చుకున్నారు? ఏదో ఒక విధంగా తన కుమారుడిని రాజకీయాల్లో ల్యాండ్ చేసి, సీఎంను చేయాలన్నదే ఆయన లక్ష్యం. రాత్రి నిద్రపోయే సమయంలో ఈ రోజు ప్రజలకు ఏం మంచి చేశానా అని ఆలోచిస్తాను అని చంద్రబాబు చెప్పుకున్నారు. కానీ వాస్తవం ఏమిటీ అంటే నిత్యం ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని కొల్లగొట్టాలి, ఏ విధంగా సొమ్ము వెనుకేసుకోవాలన్నదే చంద్రబాబు ఆలోచన. ఏ విధంగా అసమర్థుడు, అజ్ఞాని అయిన కుమారుడిని రాష్ట్రంపై ఎలా రుద్దాలనేదే ఆయన ఆలోచన. తాజాగా రూ.26వేల కోట్లు రుణంగా అమరావతి కోసం తీసుకువస్తున్నారు. ఈ సొమ్మును ఆయనకు చెందిన బంగారు కుటుంబాలకు పరుస్తారు. వారి నుంచి కమీషన్లు దండుకుంటారు.

- ప్యాకేజీ రాజా పవన్ కళ్యాణ్

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 'మా దగ్గర సత్తా లేనప్పుడు... ప్రజలకు ఉపయోగపడే సత్తా, బలం, సమర్థత, తెలివితేటలు, ప్రతిభ ఉన్నవారికి పడే ఓట్లు చీలకుండా వారికి మద్దతు ఇస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే 2014 నుంచి చంద్రబాబుకు మద్దతు ఇస్తున్నట్లు' ప్రకటించారు. తనకు సత్తా లేదని, చంద్రబాబుకు మాత్రమే సత్తా, పాలనా సామర్థ్యం ఉందని, ఆయన జీవితాంతం సీఎంగా ఉండాలని, తాను కింద ఉండి సేవ చేస్తానని స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రకటించుకున్నారు. మరోవైపు పవన్ అభిమానాలు తమ నాయకుడు సీఎం కావాలని అరుస్తుంటారు. ఇది పవన్ కళ్యాణ్ వింటే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారు. పవన్ కళ్యాణ్ స్వయంగా తనకు సామర్థ్యం లేదు, చంద్రబాబు మాత్రమే సమర్థుడు అని చాటారు. అలాంటప్పుడు సీఎం కావాలని పవన్ అభిమానులు ఎలా అనుకుంటారు? ఈ సందర్భంగా సీ.నారాయణరెడ్డి రాసిన ఒక గేయం ఈ సందర్భంగా గుర్తుకు వస్తోంది. 'కరగనిదే కొవ్వొత్తి కాంతిని ఎలా ఇస్తుంది... మరగనిదే నీరు ఎలా మబ్బురూపు దాలుస్తుంది... నలగనిదే అడుగులు ఎలా నర్తించబడతాయి... మలచనిదే రాయి ఎలా శిల్పంగా మారుతుంది...?' సామర్థ్యం పెంచుకునే ప్రయత్నం చేసే ఆలోచనే పవన్ కళ్యాణ్‌కు లేదు. జనసేన సైనికులు, కాపు సోదరులు దీనిని అర్థం చేసుకోవాలి. ఎక్కడా పవన్ కళ్యాణ్ అసమర్థుడు అని మేం అనడం లేదు. ఆయనే తనకు పాలించే సత్తా లేదని, సీఎంగా చంద్రబాబు మాత్రమే సమర్థుడు అని చాటుతున్నాడు. పవన్ కు ప్రతినెలా ప్యాకేజీ బ్రహ్మాండంగా అందుతోంది. అందువల్ల ఆయన తనకు సత్తా లేదు, ప్యాకేజీ తీసుకోవడం, చంద్రబాబుకు సేవచేయడం చాలు అని అనుకుంటున్నారు. ప్రభుత్వంలో వసూళ్ళు, బదిలీలు, కమీషన్లు అన్నీ పప్పురాజా నారా లోకేష్ చేస్తున్నారు. దీనిలోంచి ప్యాకేజీ రాజా పవన్ కళ్యాణ్‌కు వాటా పంపుతున్నారు.

- పీ4 జరుగుతుంటే పప్పురాజా ఎక్కడా?

ఉగాది సందర్భంగా పీ4 కార్యక్రమం జరుగుతూ ఉంటే పప్పురాజా నారా లోకేష్ కనిపించలేదు. మన చిట్టిరాజా క్రికెట్ మ్యాచ్ చూయడానికి వెళ్ళాడు. ప్రతి వారంలో రెండు రోజులు శని, ఆదివారాలు చిట్టిరాజాకు విరామం. రెండు వారాలకు ఒక సారి చంద్రబాబుకు విరామంమీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ...

- పోలవరం ప్రాజెక్ట్ విషయంలో చంద్రబాబు తెలివితక్కువ, దురాశ వల్ల ప్రాజెక్ట్ నిర్మాణంలో జాప్యం. దీనిపై ఎటువంటి చర్చకు అయినా సిద్ధం. పోలవరంను పూర్తి చేయాడానికి వైయస్ఆర్, వైయస్ జగన్ చిత్తశుద్ధితో పనిచేశారు. . సాగునీటి రంగంలో ఏ మాత్రం అనుభవం ఉన్నవారైనా సరే ముందుగా కాఫర్ డ్యాంలను నిర్మించిన తరువాతే డయాఫ్రంవాల్ నిర్మాణం చేయాలని చెబుతారు. కానీ చంద్రబాబు చేసిన తెలివితక్కువ పనివల్లే పోలవరంకు నష్టం జరిగింది. నది ప్రవహిస్తుండగానే వేసవిలో డయాఫ్రంవాల్ నిర్మించి, కాఫర్ డ్యాంలు సగం వేసి వదిలేశారు. చంద్రబాబు చెబుతున్న లెక్కల ప్రకారం 90 శాతం పనులు పూర్తయితే ఎందుకు ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం లేదు. 2027 వరకు సమయం కావాలని ఎలా అడుగుతున్నారు? పోలవరంను సర్వనాశనం చేసింది చంద్రబాబు. కేంద్రం చేయాల్సిన ప్రాజెక్ట్ ను రాష్ట్రం ఎందుకు తీసుకుంది? ఎన్నిసార్లు దీనిపై ప్రశ్నించినా సమాధానం లేదని'అంబటి అన్నారు.

## అక్రమ కలప తరలిస్తున్న లారీ పట్టివేత

ప్రజాభూమి, బుట్టాయగూడెం



అక్రమంగా మారుజాతి పుల్లను తరలిస్తున్న లారీని, ట్రాక్టర్ ను అటవీశాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మండలంలోని కన్నాపురం ఫారెస్ట్ సెక్షన్ అధికారి బి. దినేష్ తెలిపిన సమాచారం ప్రకారం ఆదివారం తెల్లవారు జామున సుమారు 2 గం సమయంలో అక్రమంగా మరుజాతి పుల్లను తరలిస్తున్న ఒక లారీ మరియు ఒక ట్రాక్టర్ ను సెక్షన్ అధికారి దినేష్ తన సిబ్బంది తో కలిసి పట్టుకుని కన్నాపురం రేంజ్ కార్యాలయంకు తరలించారు. ఆ మరు జాతి పుల్ల విలువ సుమారుగా 35,000/- వరకు ఉంటుందని తెలిపారు, ట్రాక్టర్ గంగవరం మెట్ట వైపు నుండి మరియు లారీ రాజోలు వైపు నుండి ఎల్లింపేట గ్రామం వైపు గా వస్తుందని సమాచారం మేరకు పట్టుకున్నట్లు చెప్పారు. ఈ రైడ్ లో పాల్గొన్న ఫారెస్ట్ సెక్షన్ అధికారి బి దినేష్, శివాజీ (చెక్ పోస్ట్ హెల్పేర్), వీర రెడ్డి ( రేంజ్ డ్రైవర్) లను ఉన్నతాధికారులు అభినందించారు.

## ఎంపిటిసి నాలి శ్రీను వదిన అకాల మరణం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



గుండెపోటుతో మరణించిన నాగలక్ష్మి కుటుంబానికి సంతాపం తెలియజేసిన పోలవరం శాసనసభ్యులు బాలరాజు. జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామం ఎంపీటీసీ నాలి శ్రీను వదిన నాలి నాగలక్ష్మి ఈ రోజు ఉదయం సడెన్ గా హార్ట్ స్ట్రోక్ రాగ జంగారెడ్డిగూడెం త్రినేత్ర హాస్పిటల్ తీసుకువెళ్ళే లోపే కాలం చెందారు అని డాక్టర్స్ నిర్ధారించగా కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. విషయం తెలుసున్న వెంటనే స్థానిక పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో సర్పంచి బుద్ధ జగ్గారావు, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## దుర్గమ్మ తల్లికి భక్తులు సారె సమర్పణ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని వీరన్నపాలెంకు చెందిన బోడిక ప్రశాంత్, సంధ్యారాణి దంపతులు రెడ్డి గణపవరం శ్రీ కనకదుర్గ శ్రీ అన్నపూర్ణ శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక సారె సమర్పించారు. ప్రశాంత్, సంధ్యారాణి దంపతులకు వివాహం అయ్యి 3సంవత్సరాలు సంతానం కలగకపోవడంతో రెడ్డిగణపవరంలో కొలువైఉన్న శ్రీ శ్రీ శ్రీ విశ్వేశ్వర అన్నపూర్ణ కనకదుర్గ అమ్మవారిని ప్రార్థించి, సంతానం కలిగితే అమ్మవారికి సారె సమర్పించుకుంటామని మొక్కుకున్నారు. ప్రశాంత్, సంధ్యారాణి దంపతుల ప్రార్థన ఫలించి, సంతానం కలగడంతో ఆదివారం ఉగాది రోజున అమ్మవారికి ఘనంగా పండ్లు, పూలు, వివిధ మిఠాయిలు, నూతన వస్త్రములతో ఘనంగా సారె సమర్పించారు.

## హేమంత్ కుటుంబాన్ని పరామర్శించిన పేట మాజీ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



బ్రెయిన్ క్యాన్సర్ తో మృతి చెందిన వెంకటలక్ష్మి కుటుంబాన్ని అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు.జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ తెల్లం దుర్గారావు, కుమారుడు తెల్లం హేమంత్ రాజ్ సతీమణి వెంకటలక్ష్మి ఇటీవలే బ్రెయిన్ కాన్సర్ తో మృతి చెందింది.ఈ రోజు నివాసం వద్ద పెద్ద కర్మ కార్యక్రమం నిర్వహించారు .అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వారి కుటుంబాన్ని పరామర్శి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతుల లక్ష్మణ్, జీలుగుమిల్లి మీడియా, బొంతు వెంకట రామారావు,నక్క శ్రీనివాసరావు, ప్రసాద్ ,బెంజి ,కడిమి సాయి ,కూరాకుల రామాంజనేయులు, జెయంతి, బొంతు రాంబాబు, తదితరులు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు .

## గంధం బోసు పిల్లలను ప్రభుత్వ ఆదుకోవాలి

**జీలుగుమిల్లి మండల బిజెపి డిమాండ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,- ప్రసాద్**

ప్రజా భూమి, జీలుగుమిల్లి



గంధం బోసు భార్య అకాల మృతి చెందడంతో వీధిని పడ్డ పిల్లలును ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జీలుగుమిల్లి మండలం డిమాండ్ చేస్తుంది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి వెంకటలక్ష్మి, భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాస్తి ప్రసాద్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు తీర్మానం చేశారు. గంధం బోసు అత్యాయత్నం కేసులో భార్య శాంతి కుమారుని రిమాండ్ ఖైదీగా విధించారు. ఏలూరు జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న మహిళకు ఖైదీ అనుమానాస్పద స్థితిలో ఆదివారం మృతి చెందినట్లు జీలుగుమిల్లి మండలంలోని తాటి ఆకలి గూడెం గ్రామంలో కలకలం రేపింది. పోలీస్ కస్టడీలో ఉన్న రిమాండ్ ఖైదీ పోలీస్ గదిలో ఉరేసుకొని చనిపోవడం సర్వత్ర విమర్శలకు తావిస్తున్నట్లయితే, వారి ఇరువురు పిల్లలు రోడ్డుమీద పడడంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. దిక్కులేని పక్షులకు మారిన ఆ పిల్లలను చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పు ఒప్పులను పక్కనపెట్టి ప్రభుత్వం వారిరువురికి తగు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వం వారు దత్త తీసుకొని భవిష్యత్తు ప్రణాళిక నిర్ణయించాలని భారతీయ జనతా జీలుగుమిల్లి మండలం మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శిలు పులుగు సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు.

## ముస్లిం సోదరులు అందరూ సుఖశాంతులతో ఉండాలి

ప్రజాభూమి, కామవరపుకోట



ముస్లిం సోదరులందరూ సుఖశాంతులతో ఉండాలని బిజెపి జిల్లా సభ్యులు ఆర్ ఆర్ లక్ష్మీ సూర్యనారాయణ రాజు అన్నారు.రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర వక్ బోర్డు సీఈవో షేక్ మహమ్మద్ అలీ గుంటూరు గృహంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఆలీకి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు ఎస్ ఆర్ ఆర్ లక్ష్మీ సూర్యనారాయణ రాజు ఏలూరు జిల్లా బిజెపి నాయకులు, చింతలపూడి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండలంలో జనసేన పార్టీలోకి ఆర్యవైశ్యుల వలస

**జనసేన కండువాలు కప్పిఆహ్వానం పలికిన పలికిన ఎమ్మెల్యే బాలరాజు**

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు జరపడం జరిగింది. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం అనంతరం ఆర్యవైశ్య సంఘ పెద్దలు, నాయకులు, వీర మహిళలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వం, భావజాలం, సిద్ధాంతాలు నచ్చి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం అది గంగాధరరావు గంగాధర వాళ్ళ అమ్మ తీసుకోవడం జరిగింది. అలాగే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమునుగు రవి అలాగే మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము ఆర్యవైశ్య సంఘం నాయకులకు జనసేన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు కొత్త సంవత్సరం అందరూ బాగుండాలి, మరెన్నో ఆరోగ్య కరమైన పండుగలు మనం అందరం కలిసిగట్టుగా జరుపుకోవాలి...ఈ నూతన సంవత్సరం సందర్భంగా సుమారు 100 ఆర్య వైశ్య కుటుంబాలు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది, మనమందరం కలిసికట్టుగా జనసేన పార్టీని ముందుకు తీసుకు వెళ్తూ మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుకుంటున్నాను. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ద్వారా తొందరలో మన మండలం లో అన్న క్యాంటీన్ కూడా వస్తుంది ప్రతీ ఒక్క పేదవారికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం.మన పోలవరం నియోజకవర్గం అభివృద్ధి కి 100 కి 200% నిత్యం నేను కృషి చేస్తూనే ఉంటాను. మీరుకూడా మన మండలం అభివృద్ధి లో పాల్పంచుకోవాలని అని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ ) ప్రచార జాతా

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలలో భాగంగా మార్చి 23వ తేదీన (సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి) అమరవీరులను స్మరించుకుంటూ దేశంలో జరుగుతున్న మత రాజకీయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, జిల్లా వ్యాప్తంగా ప్రచారజాతాను ప్రారంభించడం జరిగిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. దీనిలో భాగంగా ఏలూరులో ప్రారంభమై ద్వారకాతిరుమల, జంగారెడ్డి గూడెం, నూజివీడు, పోలవరం, కొయ్యలగూడెం, టి.నర్సాపురం, చింతలపూడి మీదుగా సోమవారం నాటికి బుట్టాయిగూడెం చేరుకుంది. స్థానిక బస్టాండ్ వద్ద పార్టీ సభ్యులతో జీపు జాతకు ఆహ్వానం పలికారు. ఈ ప్రచార జాతలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ దేశాన్ని అప్పుల మయంగా మార్చిన మోడీ గద్దె దిగాలని, మత సామ్రాస్యాన్ని దెబ్బ తీసే విధంగా బిజెపి పరిపాలన ఉందని అన్నారు. రాష్ట్రంలో కుటమీ ప్రభుత్వం కూడా హామీలను నెరవేర్చుకోలేని స్థితిలో ఉందని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనలో వైఫల్యం చెందాయని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు ఈ సందర్భంగా గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు కారం దారయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రత్యేక మెగా డీఎస్సీను ఏర్పాటు చేయాలని, గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఏజెన్సీలో గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కన్వీనర్ భేతి కిషోర్ మాట్లాడుతూ మతాలను సామరస్యంగా ఉంచవలసిన రాజకీయ పార్టీలు మతాల మధ్య చిచ్చుపెట్టి, దేశాన్ని తగలబెడుతున్నాయని, మాన వత్వం మంటగలుస్తుందని అన్నారు. చోడెం దుర్గ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పల్లె స్థాయిలో మూడు సెంట్లు పట్టణ స్థాయిలో రెండు సెంట్లు ఇల్లు కట్టుకునేందుకు నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుంచే వసంతరావు, నరేంద్ర,,శివ, మండల నాయకులు సూరి, చంద్రం, గంగరాజు, సింగారమ్మ, మోహన్, శ్రీను, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి గణపవరం ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం...

**పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



మండలంలోని రెడ్డి గణపవరం శ్రీ కనకదుర్గ, శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. శ్రీశ్రీశ్రీ కనకదుర్గ, అన్నపూర్ణ అమ్మవార్లను, విశ్వేశ్వరస్వామి వారిని సోమవారం ఎమ్మెల్యే బాలరాజు దర్శించుకుని, పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బాలరాజుకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఎమ్మెల్యే బాలరాజును సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు ప్రాంగణంలోని ఇతర ఆలయ సమూహాలను, పరిసరాలను పరిశీలిం చారు. ఇటీవల జరిగిన 100వ సంవత్సర అమ్మవారి (తిరుణాలను) జాతరను అత్యంత వైభవపేతంగా, విజయవంతంగా నిర్వహించినందుకు ఆలయ ధర్మకర్త భౌమ రాజు సత్యనారాయణ రాజు, ఉత్సవ కమిటీ ఆలయ చైర్మన్ అల్లూరి రత్నాజీ రావు, తదితరులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు జనసేన ప్రధాన కార్యదర్శి గురజాల వెంకటేశ్వరరావు, గద్దె కృష్ణ విజయ్, నాగ దుర్గారావు, ఇల్లా సూరిబాబు, పిడక మురళి, టిడిపి నాయకులు హర్ష , పుసులూరి రవి చందు , పుసులూరి వీర్రాజు, పి. మంగరాజు ,జి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో చెన్నకేశ్వర స్వామి సంభరం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



స్థానిక రేఖపల్లి గ్రామానికి చెందిన మామిడి రాజు అనే రైతుకు ఇటీవల ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి వచ్చిన ఆయన, ములకలపల్లి మండలం జగన్నాథపురం నుండి తోడ్కొని వచ్చిన చెన్న కేశ్వర స్వామి ప్రతిమలతో రేఖపల్లి గ్రామం మామిడి రాజు నివాసం వద్ద భక్తి శ్రద్ధలతో చెన్నకేశ్వర స్వామి సంభరంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చెన్న కేశ్వర స్వామి ప్రతిమలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన మిచ్చారు. అదేవిధంగా రాత్రి సమయంలో మామిడి రాజు నివాసం ముందు చెన్నకేశ్వర స్వామి ప్రతిమలతో మేళతాళాలతో సంబరం నిర్వహించారు. ములకనపల్లి మండలం జగన్నాథపురం గ్రామంలో కొలువు దీరిన స్వామివారిని, పల్నాడు జిల్లా కారం పూడి పీఠాధి పతి పిడుగు తరుణ్ చెన్న కేశవ ఆశీస్సులతో భక్తుడు మామిడి రాజు నేతృత్వంలోఈ కార్యక్రమంలో జగన్నాద పురం వాస్తవ్యులు దైవ జనులు గూడూరు అప్పారావు, కాటారపు అప్పారావు కాటారపు వెంకట్రావు కొనకాల సాయిబాబు, పామర్తి శ్యామ్, తలగాని నాగరాజు, వేములపల్లి రామారావు, తలగాని సత్తిబాబు తలగానిమణి జుత్తిక సూర్యచంద్రరావు వ ా వి ం డ ి వెంకటేశ్వరరావు మామిడి పుణ్ణేశ్వరరావు మామిడి బాలజీ మామిడి గంగాధర్, మామిడి చంద్ర శేఖర్, మామిడి వంశి గౌడ్, మామిడి చైతన్య కుమార్, గుండు నరసింహారావు, మామిడి సత్యనారాయణ, తలగాని రామచంద్రం, తలగాని వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు, ముళ్ళపూడి రాంబాబు. గెడ్డం లక్ష్మణరావు వారు పూజల్లో పాల్గొని సంబరాలను నిర్వహించారు. యావన్మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .

## గారపాటి తపన చౌదరి కార్యాలయం లో ఉగాది పండుగ పంచాంగ శ్రావన పూజా కార్యక్రమం

ప్రజాభూమి,వెలేరుపాడు



ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ఏలూరులో బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గారపాటి. సీతారామాంజనేయ చౌదరి కార్యాలయం లో, గారపాటి. సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగినటువంటి ఉగాది పంచాంగ శ్రావణ, పూజా కార్యక్రమం సందర్భంగా గారపాటి. సీతారామాంజనేయ చౌదరి ,సినీ గాయకులు అనంత శ్రీరామ్ ని అలాగే అక్కడకు వొచ్చిన పెద్దలను కలవడం జరిగినది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీజేపీ కార్య వర్గ సభ్యురాలు, మండల ఇంచార్జ్ బొరగం. వెంకట లక్ష్మి ,జిల్లాబీజేపీ పార్టీ కార్యదర్శి చాట్రాతి. ప్రసాద్ , బీజేపీ పార్టీ వెలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ,వెలేరుపాడు బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి,బీజేపీ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల. రాము ,మండల కార్యదర్శి పులగం. వెంకట సుబ్బారెడ్డి , మండల ఉపాధ్యక్షుడు బుగ్గల. శివరామ కృష్ణ, , కిసాన్ మోర్చ పైడి మార్ల. కోటిరెడ్డి , పాల్గున్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొనే పండుగలలో ఒకటి రంజాన్ పండుగ, ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజు' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మా లకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం. రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగ కుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయస్సులో తారతమ్యం లేకుండా చిన్న, పెద్ద, ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉంటారు. ఉపవాస దీక్షలతో బలహీనతలు, వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు. ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు (రోజా)సహారీతో ప్రారంభమై ఇఫ్తార్తో ముగుస్తుంది. ఈ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి, అనంతరం ఒకరికొకరు (హత్తుకొని) ఆలింగనం చేసుకొని రంజాన్ శు భాకాంక్షలు చెప్పుకున్నారు. అలాగే మతబేధాలు లేకుండా స్నేహితులను, తెలిసిన వారిని పిలిచి సేమియాలను అందరికీ పంచారు. ఈ రంజాన్ సందర్భంగా మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు సంతాపాకల వద్ద గల మసీదు వద్దకు చేరుకొని, ముస్లిం సోదరులను హత్తుకొని, రంజాన్ శు భాకాంక్షలు చెప్పారు.



## శ్రీ విశ్వ వసు నామ ఉగాది పురస్కరించుకొని కుక్కుటేశ్వర స్వామి దర్శించుకున్న కాకినాడ జిల్లా ఎస్పీ దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మొదటి కాశీగా పిలవబడుతున్న పాతగ యక్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వరి శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి అమ్మవార్లను. పదవ శక్తిపీఠం పురోహితిక అమ్మవారిని కాకినాడ జిల్లా ఎస్పీ పి. బిందు మాధవ్ దంపతులు, శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు, పిఠాపురం పాతగయ క్షేత్రమునకు ఉన్న స్వామి వార్ల, అమ్మవార్ల దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించుకొని అనంతరం హెూమం నందు పాల్గొన్నారు. వీరికి వేద ఆశీర్వచనం అనంతరం, దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది వారికి శేష వస్త్రాలు, స్వామి వారి చిత్ర పట్టం, ప్రసాదం అందజేయడమైనది.

## డాక్టర్ సామ్యూల్ జార్జ్ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ఇంటర్వ్యూలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం, డాక్టర్ సామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో డివిస్ లేబరేటరీస్ సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు తేదీ 31 మార్చి 2025న విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్య క్రమంలో డివిస్ లేబరేటరీస్ హెచ్ఆర్ హరికృష్ణ హాజరై, విద్యార్థులకు రాత పరీక్ష oral ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో ఇతర కళాశాల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై. రాజా జయరాం, అకా డమిక్ డైరెక్టర్ డాక్టర్ వై. సునీత, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె. అశోక్ బాబు మరియు అధ్యాపకేతర బృందం పర్యవేక్షించారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో జార్జ్ ఫార్మసీ కళాశాల నుంచి సుమారు 40 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిసింది. డివిస్ లేబరేటరీస్, ఒక ప్రముఖ ఔషధ తయారీ సంస్థగా, విద్యార్థులకు వృత్తి అవకాశాలను అందించడంలో ఈ కార్య క్రమం కీలక పాత్ర పోషించింది. ఎంపికైన విద్యా ర్థులను డాక్టర్ ఆదిములకు సతీష్ అభినం దించడం జరిగినది. ఈ విజయవంతమైన కార్యక్రమం విద్యార్థు లకు వారి విద్యాసంబంధ నైపుణ్యా లను పరిశ్రమలో అనువర్తించే అవకాశాన్ని కల్పించింది

## చల్లారని క్రైస్తవుల ఆగ్రహం
## తునిలో క్రైస్తవ సంఘాలు భారీ ర్యాలీ

ప్రజా భూమి తుని



తునిలో క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీతుని పాయకరావుపేట క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి బిల్డింగ్ నుంచి గొల్ల అప్పారావు సెంటర్ మీదుగా రాజా గ్రౌండ్ వరకు ప్లేకార్డులతో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేసి నిందితులను తక్షణమే ప్రకటించాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాసా సంస్థల అధినేత నూతలపాటి సోనీవుడ్ , పాస్టర్లు సాల్మన్ రాజు ,యోహాన్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతితో క్రైస్తవులు ఆందోళన కలిగించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు మత సామరస్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని దైవజనులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ కె.దిలీప్ కుమార్,పాస్టర్లు,నక్కా జాన్ ఆనంద్, డి.నరేంద్ర,వి.ప్రసాద్ బాబు, బి.రాజుబాబు,కార్ల కిషోర్, కె. ఫిలిప్,వి. లాజరస్, కాలేబు,పాలు, మధు బాబు , టీడీపీ నాయకులు బోడపాటి శ్రీను, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బాలమ్మ జాతరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహంలో గోకవరం గ్రామదేవత గుబ్బలమ్మ జాతర మహోత్సవానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కు ఆహ్వాన పత్రం అందించిన గుబ్బలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు ఈ సందర్భంగా చైర్మన్ ఆచంట రాజు మాట్లాడుతూ గోకవరంలో వెలసిన మాతృశ్రీ గుబ్బలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు మార్చి 29 స్థిరవరం నుండి ఏప్రిల్ మూడో తేదీ గురువారం వరకు అంగరంగ వైభవంగా జాతర మహోత్సవములు జరుగుతున్నాయని ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకోవాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు ఆహ్వాన పత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆచంట రాజు,గన్నెడ్డిసన్యాసిరావు,గున్నూరు లాజర్, ముప్పిడి నాగేశ్వరరావు, టిడిపి యువనేత ఆచంట బాబి, అలమండ శివాజీ, పీత శ్రీను, వల్లూరి ప్రసాద్, వెన్ను వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండగ
### మాజీ మంత్రి వైసీపీ నాయకులు ముద్రగడ పద్మనాభం

ప్రజా భూమి కిర్లంపూడి

సర్వ మానవ సమానత్వానికి కరుణకు దాతృత్వానికి రంజాన్ పండగ ప్రతీక, పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులతో పాటు ప్రజలందరికీ మాజీ మంత్రి వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం శుభాకాంక్షలు తెలిపారు. కిర్లంపూడి లో ముద్రగడ నివాసంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకు ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



## ముస్లిం సమాజానికి 'రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ . పిఠాపురం టౌన్ లో 24. 25. వార్డులో ఉన్న మసీదులను దర్శించి ముస్లిం సోదరులకు పిఠాపురం నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు నిమిత్తం 2014 కు 2019లో తెలుగు దేశం పార్టీలో ముస్లిం కమ్యూనిటీ హాల్ నిమిత్తం 50.లక్షలు నిధులు కేటాయించి 75 సెంట్లు ల్యాండ్ కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రభుత్వం మారడంతో వైసిపి ప్రభుత్వం రావడంతో ముస్లిం సోదరులకి అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం కూటమి ప్రభుత్వ లో ఉన్నాం కాబట్టి గతంలో ముస్లిం సోదరులకు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం నిర్మాణం పూర్తి చేస్తామని మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం



సందర్భంగా దేశం, రాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ఎన్ వర్మ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా ఆశీస్సులతో రాష్ట్రం సుఖ సంతోషాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మైనార్టీ కుటుంబాల ఆర్థిక తోడ్పాటుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మౌజన్, ఇమామ్లకు గౌరవ వేతనం, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అందించడం జరిగిందని, రంజాన్ మాసంలో ముస్లిం



సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తూ ఇతరులకు సాయం చేస్తూ పండుగ జరుపుకున్నారని, ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆ అల్లాను కోరుకుంటున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు. కొండేపూడి సూర్య ప్రకాష్. పిల్లి చిన్న యాసిన్ కాల్ బంగారు బాబు సలీం రాజా శ్రీను వాసు మసకపల్లి రాజా తిరుమలరావు కొరుపోలు శ్రీను ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిస్ట్ డా. సునీల్ కుమార్ యాండ్రకు నంది ఆవార్డు- ఆవార్డు పట్ల పలువురు హర్షం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ సీనియర్ జర్నలిస్ట్, ఫిల్మ్ ఆర్టిస్ట్ డా. సునీల్ కుమార్ యాండ్రకు నంది అవార్డు లభించింది. బంగారుతల్లి లఘుచిత్రానికి కథ, స్క్రీన్ప్లే, మాటలు రచించినందుకు శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ సొసైటీ నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో భాగంగా నంది అవార్డుతో రచయిత డాసునీల్ కుమార్ యాండ్రను హైదరాబాద్లోని శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. గత 4నెలల క్రితం శ్రీవిశ్వకర్మ క్రియేషన్స్, ఆర్.కె.క్రియేటివ్స్, జి.వి.వి.ఎంటర్ టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మించిన బంగారు తల్లి లఘుచిత్రంలో టిక్టాక్ స్టార్ దుర్గారావు దంపతులు, చైల్డ్ ఆర్టిస్ట్ మంజుశ్రీ, నటులు ఆర్.కె, దాకే సింహాచలం, బాబి, సూరిబాబు, పెద్దాడ వెంకటేశ్వరరావు, ఇతర నటీనటులు నటించిన బంగారు తల్లి లఘుచిత్రం కోమటి రామకృష్ణ (ఆర్.కె) దర్శకత్వం వహించగా టిక్టాక్ స్టార్ దుర్గారావు అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ రిలీజ్ అయ్యింది. రిలీజ్



అయ్యిన అతి కొద్ది కాలంలోనే సుమారు లక్ష్యా 80వేల మంది ప్రేక్షకుల తిలకించి విశేష ఆదరణ కనబరిచారు. ఈ సంధర్భంగా నంది ఆవార్డు గ్రహీత డా సునీల్ కుమార్ యాండ్ర మాట్లాడుతూ ఈ ఆవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ సొసైటీ ఫౌండర్ ఛైర్మన్ బండారి శ్రీధర్ నానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది సంధర్భంగా ఆవార్డు ప్రధానం చేయడం జరిగిందని, ఈ ఆవార్డు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, వెండితెర,




బుల్లితెర నటుడు జెమిని సురేష్, నటులు దిల్ రమేష్, బి. హెచ్. ఈ.ఎల్.ప్రసాద రావు, సినీయర్ దర్శకులు బాబ్జి, నిర్మాత ముసాఆలీఖాన్, మోడల్ సృజన, జూనియర్ పవన్ కళ్యాణ్, జూనియర్ చంద్రబాబు, సుమిత్ మీడియా సిఈఓ వంశీకృష్ణల చేతుల మీదుగా తీసుకోవడం జరిగిద`న్నారు. బంగారు తల్లి చిత్రానికి దర్శకత్వం వహించిన డా. కోమటి రామకృష్ణకు కూడా ఉత్తమ దర్శకుడిగా ఆవార్డు లభించిందన్నారు. ఈ సంధర్భంగా డా,సునీల్ కుమార్ కు పిఠాపురం పట్టణ ప్రముఖులు, రాజకీయనాయకులు, స్నేహి తులు, పాత్రికేయ మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి నేత కుంచే తాతాజీ తల్లి మంగయ్యమ్మ దశదినకర్మ లో పాల్గొన్న టిడిపి నేతలు

ప్రజా భూమి జగ్గంపేట

కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచె తాతాజీ మాతృమూర్తి మంగయమ్మ దశదినకర్మలో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, సీనియర్ టిడిపి నాయకులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం జగ్గంపేట నియోజక వర్గం తెలుగు యువత



ఉపాధ్యక్షులు బద్ది సురేష్ తదితరులు మంగయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించి వారి కుమారులు తాతాజీ, శ్రీనివాస్ కు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ కర్రీ లక్ష్మీనారాయణ, బాలుకుల సుబ్బారావు, ఫిషర్మెన్ సొసైటీ చైర్మన్ మురసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఈ వారం అన్న క్యాంటీన్ దా త దిడ్డి చక్రవర్తి, వెంకట్రారాజు(చిన్న శ్రీను)

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ దిడ్డి వెంకట్రా రాజు వెంకటరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి మనవలు చక్రవర్తి, వెంకట్రారాజు (చిన్న శ్రీను) ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని



అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు గెలవడం జరిగిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, యల్లమిల్లి సీఎం, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, తెలగ రెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రరావు, దేగల సత్తిబాబు, తెలగ రెడ్డి ప్రకాష్, దొమ్మ శ్రీను, వల్లభ శెట్టి వ్వ్ కోటేశ్వరరావు, అర్జీ రాంబాబు, తణుకు దుర్గారావు, చింతపల్లి భద్రం, కాపుగంటి బాబులు, దార్లంక నూకరాజు మల్లేపల్లి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం జామియా అంజుమన్ మసీద్ నూతన కార్యవర్గ ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక జామియా అంజుమాన్ మసీద్ లో రంజాన్ శుభదినం లో ఏలేశ్వరం మండల పరిషర ప్రాంతంలో నివసించే ముస్లిం సహెూదరులు సోమవారం ఒకరికొకరు అలింగణం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జమీయ అంజిమాన్ మసీద్ కి నూతన పాలకవర్గ కమిటీకి ఏర్పాటు చేసుకున్నారు. జామియా అంజుమాన్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్కే సర్దార్ వైస్ ప్రెసిడెంట్ గా షేక్ దాదాసాహెబ్ కార్యదర్శిగా ఎస్.కె అమీర్ నూరిన్ షకీల్ రబ్బాని లను ఆలయ కమిటీ సభ్యులుగా ఏలేశ్వరం మండల పట్టణ ముస్లిం అందరూ పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి పుర ప్రముఖులంతా శుభాకాంక్షలు తెలిపారు



## పీఠికాపుర ప్రముఖులకు ఉగాది ప్రతిభా పురస్కారాలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని పిఠాపురం పట్టణంలో ఉన్న శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం, పురుహూతికా కల్చరల్ అసోసియేషన్, మన ఊరు మన బాధ్యత ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాదం ఉదయ సూర్య ప్రకాష్ లక్ష్మి కుమారి దంపతుల సౌజన్యంతో కవి సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కవి సమ్మేళనంలో వారణాసి కామేశ్వర్ శర్మ, తటవర్తి సుబ్బారావు, ఆకొండి వెంకటలక్ష్మి, రేగళ్ల నీలకంఠ శర్మ, ఎస్.వి.వాసుదేవ రావు, మేకా మన్మధరావు, వి. బులిప్రసాద్, జి.ప్రమీల, బండి రాజ్ కుమార్, ఆకొండి విశ్వనాథ శాస్త్రి, కె.అప్పారావు, కంచుమర్తి భవానీ శ్యామల, మేడిది భవానీ తదితర కవులు పాల్గొని ప్రసంగించారు. వింజమూరి గాయత్రి శిష్య బృందంచే సంగీత విభావరి నిర్వహించారు. వారణాసి కామేశ్వర శర్మ శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది విశిష్టతను తెలియజేశారు. ఏపిఎస్జీఆర్ఈ కె.పద్మనాభం, వ్యవసాయ పారిశ్రామికవేత్త పేకేటి నాగేశ్వరరావు, న్యాయవాది, గోకివాడ సర్పంచ్ కీర్తి హరినాథ్ బాబు, శ్యామ్ కోచింగ్ ఇనిస్యూట్ జి.శ్యామ్, ఆధ్యాత్మిక, సామాజికవేత్త మేకా సూర్య ప్రకాష్, చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవి కుమార్, సంగీత ఉపాధ్యాయురాలు వింజమూరి గాయత్రి, పరిశోధకులు తటవర్తి సాయి వంశీకృష్ణ, డాక్టర్ అబ్బిరెడ్డి శ్రీధర్ రెడ్డిలకు పీఠికాపుర ప్రతిభా పురస్కారాలు అందజేశారు. బాదం ఉదయ్ సూర్య ప్రకాష్, లక్ష్మి కుమారి దంపతులు, ఆకొండి శివరామయ్య, వల్లి దంపతులకు ఉగాది విశిష్ట ఆదర్శ దంపతులు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మన బాధ్యత అధ్యక్షుడు కొండేపూడి శంకర్రావు, కౌన్సిలర్ అల్లవరపు నగేష్ పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# అమలాపురం రూరల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షునిగా రాధాకృష్ణ

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఏలేశ్వరం రాధాకృష్ణ నియమితుల య్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామక పత్రాలను రాధాకృష్ణకి అందజేసారు. ఈసంద్భంగా చిట్టి బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు అందరూ కూడా పార్టీ కోసం కష్టపడి పని చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమ లో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాసరావు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 2,3 ,తేదిల్లో పలు మండలాల్లో విద్యుత్ కు అంతరాయం.



## ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రత్నాలరావు.

ప్రజాభూమి రామచంద్రపురం.

ఏపీ ట్రాన్స్కో లో ప్రధానమైన 220కేవీ సామర్లకోట సబ్ స్టేషన్ లో విద్యుత్ కంట్రోల్ ప్యానల్స్ వేస్తున్న సందర్భంగా పలు చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడను న్నట్లు రామచంద్రాపురం ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రత్నాలరావు సోమ వారం తెలిపారు. దీనిలో భాగంగా ఏప్రిల్ 2, 3 తేదీల్లో రామచంద్రపురం, గంగవరం, కపిలేశ్వరం, రామచంద్రపురం రూరల్,మండపేట ,ఆలమూరు, రాయవరం మండలాల్లో ఉదయము 7 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు మధ్యలో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు .కావున విద్యుత్ వినియోగ దారులు ఈవిషయంలో సహకరించాలని కోరారు . దీనికి తగ్గట్టుగా తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఇ ఇ రత్నాలరావు తెలియచేశారు.

# అర్ధరాత్రి నిలిచిపోయిన పంటి తప్పిన ప్రమాదం

## భయా భ్రాంతులు తో ప్రయాణీకులు .

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గుత్తెనదీవి–గోచగుల్లంక రేవు లో ఆదివారం రాత్రి గోదావరి మద్యలో అర్ధరాత్రి ప్రయాణికులతో ఉన్న పంటి సాంకేతిక లోపంతో నిలిచిపోవడంతో ప్రయాణీకులు భయా భ్రాంతులయ్యారు.తోటి పడవ ప్రయాణీకులు స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందంటు న్నారు. ఈ లంక చుట్టూనాలుగువైపులా నీటితో పడవలపైన మాత్రమే వెళ్లగలిగే ద్వీపం గోగుల్లంక. ఉగాది సందర్భంగా ప్రతీ సంవత్సరం ఇక్కడ గంగమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల జాతర ఈ లంక ద్వీపంలో జరుపుతారు.ఈ జాతరను చూసేందుకు చుట్టుప్రక్కల గ్రామాలనుండి తండోపతండాలుగా ప్రజలు తరలివస్తారు, సాధారణంగా పగలుమాత్రమే నడిపే పంటిని జాతర సందర్భంగా రాత్రి ప్రజలను తరలిస్తుండగా సుమారు వందమందితో ప్రయాణిస్తున్న పంటి గోదావరి మద్యలోకి వచ్చేసరికి నిలిచిపోయింది . భయపడిన ప్రయాణీకులు హాహాకారాలు చేసారు..ఈసమయంలో కొంతంమది నాటు పడవల వారు వెంటనే స్పందించి పడవలపై ప్రయాణీకులను తీరానికి చేరవేసారు.కొంత సమ యం తర్వాత కార్మికులు వచ్చి పంటిని మరమ్మతు చేసి ప్రయాణీకులను సురక్షితంగా గోగుల్లంక తీరానికి తరలించడంతో కధ సుఖాంతమయింది.

# విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో మంత్రి సుభాష్

ప్రజాభూమి, కాజులూరు.



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సోమవారం కాజులూరు మండలం గొల్లపాలెంలో రెండు చోట్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈమేరకు మంత్రి సుభాష్ గొల్లపాలెం– గుండారంలో శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే ఇదే గ్రామానికి చెందిన గొల్లపాలెం గ్రామం చీకట్లవారి పేటలోశ్రీ శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ గణపతి సాయిబాబా స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు.ఈసంర్భంగా ఆయా చోట్ల పురోహితపండితులు మంత్రి సుభాష్ చే పూజాకార్యక్రమాలు చేయించారు అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ,అభిమానులు, గ్రామంలోపెద్దలు,తదితర భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గెయల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 17 లక్షల 99 వేల 382 రూపాయలు వ్యయం తో స్థాయిన్ లెస్ స్టిల్ డస్ బిన్స్ వితరణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



గెయిల్ ఇండియా లిమిటెడ్ రాజమహేంద్రవరం వారు 17,99,382.00 విలువైన 85 స్టెయిన్లెస్ స్టీల్ డస్ట్ బిన్స్ (ట్విన్ బిన్స్) స్టాండ్లతో సహా విరాళంగా ఇచ్చారు. కె.వి.ఎస్. రావు, చీఫ్ జనరల్ మేనేజర్, గెయిల్ రాజమండ్రి కె.బి. నారాయణ, జనరల్ మేనేజర్, గెయిల్ రాజమండ్రి రాజన్ కరతిస్వరన్, డిప్యూటీ జనరల్ మేనేజర్, గెయిల్ రాజమండ్రి ప్రభాకర్ దీవి, చీఫ్ మేనేజర్ (హెచ్.ఆర్), గెయిల్ రాజమండ్రివై.వి.ఎస్. మూర్తి, మేనేజర్ (హెచ్.ఆర్), గెయిల్ రాజమండ్రిఎన్.ఎస్.ఎస్. శర్మ, మాజీ మేనేజర్ (హెచ్.ఆర్), గెయిల్ రాజమండ్రి వారు శ్రీ వీరు శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానముకు విరాళంగా అందజేసియున్నారు.

# గారపాటి తపన చౌదరి కార్యాలయం లో ఉగాది పండుగ పంచాంగ శ్రావన పూజా కార్యక్రమం

ప్రజాభూమి,వెలేరుపాడు



ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ఏలూరులో బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గారపాటి. సీతారామాంజనేయ చౌదరి కార్యాలయం లో, గారపాటి. సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగినటువంటి ఉగాది పంచాంగ శ్రావణ, పూజా కార్యక్రమం సందర్భంగా గారపాటి. సీతారామాంజనేయ చౌదరి ,సినీ గాయకులు అనంత శ్రీరామ్ ని అలాగే అక్కడకు వొచ్చిన పెద్దలను కలవడం జరిగినది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీజేపీ కార్య వర్గ సభ్యురాలు, మండల ఇంచార్జ్ బొరగం. వెంకట లక్ష్మి ,జిల్లాబీజేపీ పార్టీ కార్యదర్శి చాట్రాతి. ప్రసాద్ , బీజేపీ పార్టీ వెలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ,వెలేరుపాడు బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి,బీజేపీ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల. రాము ,మండల కార్యదర్శి పులగం. వెంకట సుబ్బారెడ్డి , మండల ఉపాధ్యక్షుడు బుగ్గల. శివరామ కృష్ణ, , కిసాన్ మోర్చ పైడి మార్ల. కోటిరెడ్డి , తదితరులు పాల్గున్నారు.

# క్రమశిక్షణ,దాతృత్వం, కలయికే పవిత్ర "రంజాన్" శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సుభాష్

ప్రజాభూమి, రామచంద్రపురం.



క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతనలు కలయికే పవిత్ర రంజాన్ మాసం అని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా దేశం, రాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదరులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా ఆశీస్సులతో రాష్ట్రం సుఖ సంతోషాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆయన ఆకాంక్షించారు. మైనార్టీ కుటుంబాల ఆర్థిక తోడ్పాటుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మసీదుల నిర్మాణానికి నిధులు కేటాయింపు, మౌజన్, ఇమామ్లకు గౌరవ వేతనం, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అందించడం జరిగిందని, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తూ ఇతరులకు సాయం చేస్తూ పండుగ జరుపుకున్నారని, ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆ అల్లాను కోరుకుం టున్నానని మంత్రి సుభాష్ తెలిపారు.

# శ్రీ జగన్మాత సదా శివ ప్రశాంత సన్నిధిలో డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి,రామచంద్రపురం





విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా పంద్ర వాడ జంక్షన్ వద్ద వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ జగన్మాత సదా శివ మందిరం ను టిడిపి నాయకులు , రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దర్శికతతో రాష్ట్రం అన్ని విధాలా అభివృధి చెందాలని కోరారు. మందిరం వ్యవస్థాపకులు పాలిక సత్యనారాయణ లక్ష్మి దంపతులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు కి ఉగాది పచ్చడి తో అమ్మవారు ఆశీస్సులు ఉండాలని కోరారు. తెలుగు ప్రజల పండుగ ఉగాది అని ఈ ఉగాది పండుగ చాలా ప్రత్యేకం అని కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వచ్చిన మొదటి తెలుగు సంవత్సరం పండుగ అని డాక్టర్ చప్పిడి వేంకటేశ్వరరావు అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం కి ఎన్ని ఒడి దుడుకులు ఉన్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే భవిష్యత్ కాలంలో మన రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృధి చెందిన రాష్ట్రం గా బావి తరాలకు అందించాలనే తపన తో పని చేస్తున్నారని అన్నారు.

రామచంద్రపురం సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.

రామచంద్రపురం సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న మరియు వారి సభ్యులు ఉగాది పర్వదిన సందర్భంగా డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మరియు డాక్టర్ చప్పిడి పూర్ణ సురేష్ లను భారీ గజమాలతో ఘనంగా సత్కరించి అభినందన జ్ఞాపిక అందజేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న మాట్లాడుతూ తగ్గిపోతుందిలే ఏం పర్వాలేదు అనే మీ ఆత్మీయ స్పర్శతో పేదలకు బడుగు బలహీన వర్గాల వారికి భారం కాకుండా వైద్య సేవలు అందిస్తున్న మీ ఆత్మీయత అనురాగాలకు భగవంతుడుమిమ్మల్ని ఆయురా రోగ్యాలతో చూడాలని కోరుచున్నాము అని తెలియజేశారు కార్యక్రమంలో అలయన్స్ గవర్నర్ వనం శ్రీనివాసరావు నేదూరి శేషగిరి బంగారు బాబు ధూళి పూడి ప్రభాకర్ శ్రీనివాస్ మాస్టారు, రాంబాబు, హృతిక్ శ్రీట్రస్ట్ సభ్యులు సరళ భవాని, దుర్గ, శ్యామల పాల్గొన్నారు.

# అబ్బుర పరిచిన చిరంజీవి. " అభి " నృత్య ప్రదర్శన ..

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అక్షయ సోషల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు – 2025 సందర్భంగా తణుకు ఎన్ జి ఓస్ హాల్ లో జరిగిన కూచిపూడి నృత్య కళా ప్రదర్శనలో శ్రీ శివ సాయి కూచిపూడి నృత్య కళా క్షేత్రం నిర్వాహకురాలు శ్రీమతి తణుకు సాయి మాదవి స్టూడెంట్ సి హెచ్ "అభి" తన నృత్య ప్రతిభతో ఎందరినో ఆకట్టుకుని పెద్దలు , గురువులు ఆశీస్సులు పొందారు . చిరంజీవి "అభి" నృత్యం రెండు తెలుగు రాష్ట్రాల్లోను ఎంత గానో ప్రాముఖ్యత సంతరించుకుంది . అభి రాజమండ్రి నుండి శ్రీ శివ సాయి కూచిపూడి నృత్య కళా క్షేత్రం నుండి తన ప్రస్థానం ప్రారంభించినందుకు రాజమండ్రి ప్రజలు ఎంతగానో ఆనందాలు వ్యక్తం చేస్తున్నారు . గతంలో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఉత్తరాధి లో కూడా తన నృత్య ప్రదర్శనతో పెద్దల మన్ననలు పొందిన అభి కి ముందు ముందు అద్భుతమైన మంచి భవిష్యత్ వుందని పలువురు అభినందించారు . ఉగాది పురస్కారల సందర్భంగా చిన్నారి అభి నృత్య ప్రదర్శన కు విచ్చేసిన పెద్దలు , గురువులు ముగ్దులయ్యారు . అభి ని ఇంత గొప్పగా తీర్చి దిద్దిన శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం నిర్వాహకురాలు శ్రీమతి తణుకు సాయి మాదవి ను పలువురు అభినందించారు . అనంతరం అభి గురువర్యులైన శ్రీమతి తణుకు సాయి మాధవిని అక్షయ సోషల్ కల్చరల్ అసోసియేషన్ వారు ప్రత్యేకమైన దుస్సాలువతో సత్కరించి మెమోంటోలను అందచేశారు . హిందూ ధర్మంకు , సనాతన ధర్మం కు కేంద్ర బిందువు అయిన కూచిపూడి నాట్యం పట్ల అభికి ఆశక్తి కల్పించి ప్రోత్సహించిన అభి తల్లిదండ్రులను సి. హెచ్. వెంకట్ , భవాని లను ఈ సందర్భంగా పలువురు అభినందించి పొగడ్తలతో ముంచెత్తారు . అనంతరం అక్షయ సోషల్ కల్చరల్ అసోసియేషన్ వారు చిరంజీవి "అభి" వారి తల్లి గారైన భవాని లను దుస్సాలువాతో సత్కరించి అవార్డు పీటికను బహుకరించారు .ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత గురువర్యులు సర్వశ్రీ తాళపాక సందీప్ కుమార్ , ఎమ్ సత్య వేణు శర్మ ,శ్రీమతి శారదా రామన్,పోతల పావని , నీరజా పెమ్మరాజు వంటి ప్రముఖులు పాల్గొని చిరంజీవి.అభి కి దక్కిన గౌరవం పట్ల హిందూ దార్మిక సంస్థ పెద్దలు , న్యాయ కోవిధులు , వైద్యులు ఒక , సామాజిక సంఘ సంస్కర్తలు ఒక సందేశం ద్వారా అభినందనలు తెలిపారు .

# అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## నెహ్రూ నగర్ ఈద్గా మైదానం ప్రార్ధనలలో మాజీ ఎంపీ భరత్ రామ్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని రాజమండ్రి మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆకాక్షించారు. రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక నెహ్రూ నగర్లోని ఈద్గా మైదానంలో సోమవారం ఉదయం ముస్లిం సోదరులు అత్యంత భక్త శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. రాయల్ మాస్క్ ఇమాం అబ్దుల్ హఫీజ్ ఖాన్ ప్రార్థనలు నిర్వహించారు. మాజీ ఎంపీ భరత్ రామ్ ఈ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' తెలిపారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు నెలరోజులపాటు కఠిన ఉపవాసాలు చేసి అల్లా ఆశీస్సులు పొందారని ఆయన అన్నారు. జగన్ బాయ్ ఎప్పుడూ ముస్లిం ల పక్షాన ఉంటారని భరత్ అన్నారు. డా వైఎస్ రాజశేఖర రెడ్డి వారసునిగా ముస్లింల సంక్షేమం గురించి ఆలోచన చేస్తారని అన్నారు.

మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఎల్లవేళలా జగన్మోహన్ రెడ్డికి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉండాలని భరత్ కోరారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లు తేవడం గురించి ముస్లిం సోదరులు ఆందోళన వ్యక్తంచేస్తున్న నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ముస్లింల పక్షాన నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని మాజీ ఎంపీ భరత్ అన్నారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మడికి అంతరాష్ట్ర కూరగాయల మార్కెట్ సమయాలు మార్పు

## ఉదయం 5 గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంటకు ఏప్రిల్ 1 నుంచి అమలు

ప్రజా భూమి ఆలమూరు



అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి నాలుగు లైన్ల జాతీయ రహదారి చెంతనున్న అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ వేళలను మార్పు చేసినట్లు ఆ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్తిబాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి ఈ మార్కెట్లో కొనుగోలు అమ్మకాలు జరుగుతాయి. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి తిరిగి మార్కెట్ ప్రారంభం అవుతుంది. రోజుకు రెండు సార్లు ఈ మార్కెట్ నిర్వహించబడుతుంది. ఈ మారిన వేళలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని సత్తిబాబు తెలిపారు. ఈ వేళలు పాటించకుండా రైతులు లేదా వ్యాపారాలు మార్కెట్లో అమ్మకాలు,కొనుగోలు చేస్తే రూ.2 వేలు జరిమానా విధిస్తున్నట్లు వారు హెచ్చరిం చారు. ఇప్పటివరకు ఈ మార్కెట్లో వేలాపాల లేకపోవడం వల్ల అటు రైతులకు ఇటు కొనుగోలుదారులకు సమన్వయం కుదరక ఇరువురికి నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మార్కెట్ కమిటీ వారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ మార్కెట్ కు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కూరగాయలను రైతులు తీసుకొస్తారు. అలాగే వీటికి కొనే వ్యాపారస్తులు కూడా వివిధ జిల్లాలు, దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ఖచ్చితమైన సమయాలు ఇప్పటివరకు పాటించకపోవడం వల్ల రైతుల ఎప్పుడు కూరగాయలు తేవాలో కొనుగోలుదారులు ఎప్పుడు రావాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందుకనే ఈ సమయాలను నిర్ణయించామని ఆ సమయాల్లోనే అమ్మకాలు కొనుగోలు జరుగుతాయని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సత్తిబాబు వివరించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు,వ్యాపారస్తులు ఈ మారిన వేళలను గుర్తించాలని ఆయన సూచించారు.

# శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు అన్నదాన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి నందు శ్రీకృష్ణదేవరాయల బలిజ తెలగ కాపు అన్నదాన సత్రం , బలిజ సంఘం నాయకులు అశోక రాయల్ ఆధ్వర్యంలో నూతనంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ వీర శివ కుమార స్వాముల వారు మరియు ఆచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ విరజానంద స్వామి చేతులమీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. వచ్చిన వారికి మినరల్ వాటర్, మజ్జిగ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా వచ్చిన మఠాధిపతులను బలిజ సంఘం నాయకులు సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతంలో శ్రీకృష్ణదేవరాయలు 20 సంవత్సరాలు పాలించినప్పటికీ స్వర్ణ యుగంగా చరిత్రకారులు చెబుతున్నారు అదే బాటలో కార్యక్రమాలు చేస్తున్న దరిమిశెట్టి శ్రీనివాసులు ( అశోక్ రాయల్ ను) అభినందించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు కొక్కు రవి రాయల్ ,ఆకుల శివ , కోనేటి నాగరాజు రాయల్ అంబిశెట్టి వెంకటసుబ్బయ్య (సూర్య విలేకరి )ధరిమిశెట్టి వెంకటసుబ్బయ్య, దరిమి శెట్టి రమణయ్య, పసుపులేటి రామయ్య, కోనేటి వెంకటసుబ్బయ్య కోనేటి సుబ్బరాయుడు, సెగినేని రమణయ్య,వినోద్ రాయల్, సూర్యనారాయణ,భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాకు విచ్చేసిన ముస్లిం సోదరులకు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



రంగసముద్రం పంచాయతీలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా నమాజ్ కి వచ్చిన ముస్లిం సోదరులకు రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి విచ్చేసిన వారందరికీ మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విచ్చేసిన సోదరులందరికీ మజ్జిగ అందచేసి దాహం తీర్చామన్నారు. పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా కలిసిమెలిసిగా కుటుంబాలతో బంధుమిత్రులతో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని లో మదర్ థెరెసా ఫౌండేషన్ కార్యకర్తలు భాషా, కాజా, రఫీ, సద్దాం, వెంకీ, పండు, అస్లం, నవీన్, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అచలానంద ఆశ్రమం నుండి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వరకు శోభాయాత్ర

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం





బ్రహ్మంగారి మఠం మండలంలోని తోట్లపల్లి అచలానందాశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ వీరాజనంద స్వాముల వారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామ ప్రజలు మరియు భక్తులు ఈ శోభాయాత్ర లో పాల్గొనడం జరిగినది. కాలజ్ఞాన సృష్టి కర్త సద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధానంలోకి భజనలు, కోలాటంలు చేసుకుంటూ భక్తులు జై శ్రీ రామ్ అంటూ శోభాయాత్రకు ప్రతి గ్రామం నుండి గ్రామ ప్రజలు ఆనందోత్సవాలతో నీరాజనం పలికారు. వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధానంలోకి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తీర్థ పప్రసాదాలు అందుకున్నారు.అనంతరం విరాజనంద స్వామి పంచాంగ పఠనం కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ శ్రీనివాసులరెడ్డి, మాధవ నాయుడు, పురుషోత్తం రెడ్డి, శ్రీరాములు, గురువు రెడ్డి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని ఈ శోభ యాత్రను జయప్రదం చేసారు...

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు
### ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాభూమి, పులివెందుల





పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో సోమవారం జరుపుకున్నారు. పట్టణంలో ని శ్రీరామ హాల్ సమీపంలోని ఈద్గా, పార్నపల్లె రోడ్డు లోని ఈద్గాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధ లతో ప్రార్థనలు నిర్వహించారు. చిన్నాపెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండగ శుభాకాం క్షలు తెలియజేసుకున్నారు.నెల రోజులపాటు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ముగించి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అల్లా చల్లని దీవెనలతో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమని ముస్లిం మత పెద్దలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు నిరుపేదలకు దానధర్మాలు చేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో పంచాంగ శ్రవణం

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



జగద్గురు శ్రీ మద్వి విరాట్ పోటులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం లో శ్రీ విశ్వావసునామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కొని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో పంచాంగ శ్రవనం కార్యక్రమం ఆస్థానంపండితులు జనార్ధ నాచారి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరభోగవసంత వెంకటేశ్వర స్వామి పెద్ద కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి,వీరంభట్లయ్య స్వామి,దత్తాత్రేయ స్వామి, గోవింద స్వామి మఠం మేనేజర్ ఈశ్వ రయ్య చారి చేతుల మీదుగా నూతన పంచాంగ పఠనం గావించారు. ఈ కార్యక్రమానికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులు, పుర ప్రజలు అధిక సంఖ్యలో పంచాంగ శ్రవణ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర
### జాతరలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల(తొండూరు)



వేముల మండలం గొల్లల గూడూరు గ్రామంలో నిర్వహించిన గంగమ్మ జాతరకు గ్రామస్తుల పిలుపు మేరకు కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి.శశికాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన జాతరలోపాల్గొని చిన్నారులు చేస్తున్న కోలాటంను తిలకించి కోలాటంలో చిన్నారుల ప్రతిభను గుర్తించి వారికి వారికి నగదును బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
### - జనసేన నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా నెల రోజుల పాటు ఉపవాసం పాటించి.. ఈద్ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు జనసేన నేత డా.దాసరి రవిశంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం స్థానిక ఈద్గాలో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను ఆయన కలిసి ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఖురాన్ అవతరించిందని, ఉపవాసా దీక్షలు ముగించి ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకుంటున్న ప్రతి ముస్లిం సోదరులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీ శ్రీ సిదయ్య స్వామి ఆరాధన మహోత్సవాల్లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం





బ్రహ్మంగారి మఠం మండలం లో గల శ్రీ మద్విరాట్ పోటులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ప్రియ శిష్యుడు శ్రీ శ్రీ సిద్దయ్య స్వాములవారి కుమారుడు పెద్ద పీరయ్య స్వాముల వారి ఆరాధనోత్సవాల్లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయ పీఠధిపతి సిద్దయ్య స్వామి తీర్థ ప్రసాదలు అందచేశారు. అనంతరం సిద్దయ్య గారి మఠం లో జరిగిన సి సి రోడ్, వీధి లైట్స్, మినరల్ వాటర్ ప్లాంట్, మరియు వసతి గృహాలును రిబ్బన్ కట్ చేసి పలు అభివృద్ధి పనులను ఎమ్ యల్ ఏ సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా ఓపెనింగ్ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లా డుతూ తన సొంత మండలం అయిన బ్రహ్మంగారి మఠాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యే సోదరుడు పుట్టా ఆనంద్ కుటుంబ సమేతంగా శ్రీ సిద్దయ్యమఠం, శ్రీకృష్ణ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి,పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసుల రెడ్డి పుట్టా వెంకటస్వామి, సాంబశివారెడ్డి, పూజా శివ వేల్పుల భాస్కర్, పోతు లూరయ్య, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ దారం బాలయ్య, యత్తపు ఈశ్వర్ రెడ్డి, లగ సాని వీరయ్య, సుధాకర్, నాగయ్య రమణారెడ్డి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈద్-ఉల్-ఫితర్: ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:





రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒంటి మిట్ట మండలంలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. రంజాన్ మాసం ముగిసిన తర్వాత జరుపుకునే ఈ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు ఈద్-ఉల్-ఫితర్, సందర్భంగా ఉదయం 9 గంటలకు మసీదులు,ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒంటిమిట్ట, ఈద్గా వద్ద అలాగే చెరువు కట్ట సమీపంలో ఉన్న మదరస, రాచపల్లి, సీతాపురం, మంటపంపల్లి, కోన రాజు పల్లి, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు అనంతరం వారు పరస్పరం ఈద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే, పేదలకు జకాత్, సదఖా రూపంలో దాన ధర్మాలు చేసి, సామాజిక సమానత్వాన్ని ప్రదర్శించారు.ఇసందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు ప్రత్యేక విందులతో పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ప్రభుత్వం, అధికారులు, రాజకీయ నాయకులు, ఇతర మతపెద్దలు ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్వారీ అబ్దుల్ సుభాన్, డీలర్ మస్తాన్, జామియా మసీద్,ముత్తవల్లి హబీబ్, హొటల్ సత్తార్, డాక్టర్ జిలాని భాష,జాకీర్ హుస్సేన్, మహమ్మద్ రఫీ, చాంద్ బాషా, మహమ్మద్ ఆరిఫ్, అజ్మతుల్ల అమనుల్లా, కరిముల్లా, ముస్తఫా, రసూల్, పీరుల్లా, కాలేశా,కమల్ భాష, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్
### - నల్ల బ్యాడ్జీలతో ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు

ప్రజాభూమి, వేంపల్లె





రంజాన్ పండుగలో భాగంగా ముస్లిం సమాజంలో శాంతి, సోదర భావాన్ని సూచిస్తూ నిర్వహించిన ఈద్ -ఉల్ -ఫితర్ ను ముస్లిం సోదరులు అందరూ ఎంతో ఉత్సాహంగా వేంపల్లెలో జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాసాలు తరువాత నెలవంక కనపడడంతో రంజాన్ పండుగను సోమవారం ముస్లిం సోదరులు జరుపుకు న్నారు. దీంతో వేంపల్లెలోని ఈద్గా సమీపంలో జరిగిన ఈద్ -ఉల్ -ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు అంతా నల్ల బ్యాడ్జీలు చేతికి కట్టుకొని ప్రత్యేక ప్రార్థనలకు హాజరైనారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మర్కస్ మసీదు వద్ద నుండి ముస్లిం సోదరులు అందరూ ర్యాలీగా బయలు దేరి మైయిన్ బజార్ మీదుగా ఉర్దూ ఘర్ షాదీఖానా సమీపంలో ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు. అనంతరం మర్కస్ మసీదు మౌలానా హర్షద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలు అనంతరం ప్రేమ, దయ, ఐక్యత, సామరస్యాం, సహనం సంతోషాల కలయికే రంజాన్ పండుగ లక్ష్యమని మౌలానా హర్షద్ అన్నారు. రంజాన్ మాసంలో దానం గుణం కూడ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. జకాత్ పేరుతో పేదలను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఖాజీ కరీముల్లా కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు అందరూ ఐక్యత భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకొనే లాగ కేంద్రంపై ఒత్తిడి పెంచాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఉన్నామనే సంకేతాలు పంపేందుకు ఈద్-ఉల్ -ఫీతర్ ప్రత్యేక ప్రార్థనల్లో నల్ల బ్యాడ్జీలతో వచ్చినట్లు చెప్పారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు అందరూ ఒక్కరికి నోక్కరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అలాగే హిందు సోదరులు కూడ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. విందు భోజనాలు చేసి అందరూ సంతోషంగా గడిపారు. నెల రోజుల పాటు ఉపవాసాలు ఉండి రంజాన్ పండుగలో బంధువులు, స్నేహితుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలుపుకొని సంతోషంగా గడిపారు.

## వృషభ రాజుల బండ లాగుడు పోటీలను ప్రారంభించిన టీడీపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారి మఠం మండలంలోని జగద్గురు శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రియ శిష్యుడు శ్రీ శ్రీ సిద్దయ్య స్వామి వారి కుమారుడు శ్రీ పెద్ద పిరయ్య స్వామి ఆరాధ మహొత్సవంలో భాగంగా వృషభ రాజుల బండలాగు పోటీలను ప్రారంభించిన బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టీడీపి యువనాయకులు కానాల మల్లికార్జున రెడ్డి ప్రారంబిం చారు. ఈ కార్యక్రమంలో బండ లాగుడు కమిటీ సభ్యులు, సుదుర ప్రాంతాలనుండి పోటీలో పాల్గొనుటకు వచ్చిన వృషభ రాజుల ఆధిపతులు మరియు సుధాకర్, నాగయ్య, పూజ శివ,మరియు మండల టిడిపి నేతలు కార్యకర్తలు చుట్టు పక్కల గ్రామ ప్రజలు ఈ బండలాగుడు పోటీలను చూడటానికి పెద్ద ఎత్తున తరలివచారు.

## పాండు సేవలు ఎంతో విలువైనవి-ఎంఇవోలు మస్తాన్ వలి, నిర్మల

ప్రజాభూమి పోరుమామిళ్ల:



సుధీర్ఘ కాలం పాటు ఎస్జీటిగా,పిఎస్ హెచ్ యం గా కలసపాడు మండలంలో ఉపాధ్యాయుడుగా కె.పాండు చేసిన సేవలు ఎనలేనివని కలసపాడు ఎంఇవో ఎస్.మస్తాన్ వలి,కాశినాయన ఎంఇవో ఓ.నిర్మల పేర్కొన్నారు. మండలంలోని పుల్లారెడ్డిపల్లెలో పిఎస్ హెచ్ యం గా పనిచేస్తూ నిన్నటిరోజు పదవీవిరమణ చెందిన కె.పాండు సన్మానకార్యక్రమంను సోమవారం కలసపాడులోని ఎంపిపి స్కూలు నందు మండల ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇవోలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,అటువంటి అవకాశం దొరకడం అదృష్టంగా భావించాలన్నారు.పాండు పని చేసిన పాఠశాలలలో బోధనాపరంగానే కాక,పాఠశాల అభివృద్ధి విషయంలో ఆయన చేసిన కృషి కొనియాడదగిన దన్నారు. సమయపాలన పాటించడంలో మండలంలో ఆయనకు ఒక ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. ఉపాధ్యాయుడుగానే కాక ఎస్టీయు సంఘంలో నిబద్ధత గల నాయకునిగా పేరొంది ఉపాధ్యాయలోకానికి అభిమానధనుడయ్యారన్నారు.ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ పాండు ఈ ప్రాంతంలోని ఉపాధ్యా యులకు తలలో నాలుక లాంటివాడన్నారు.ఎక్కడపనిచేసినా ఆగ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో ,గ్రామ ప్రజలతో మమేకమై పనిచేస్తారన్నారు.అనారోగ్య పరిస్థితులలో సైతం తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి వెనుకాడలేదన్నారు. పదవీవిరమణ తరువాత సమాజసేవకు కొంత ప్రాధా న్యత ఇవ్వాలన్నారు. అనంతరం పాండు దంపతులను మండలంలోని ఎస్టీయు,యుటీఎఫ్, ఎపిటిఎఫ్ ఉపాధ్యాయసంఘ నాయకులు వెంకటరెడ్డి,బాలజోజి, క్రిష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్టీయు రాష్ట్ర, జిల్లా,రీజియన్,మండల నాయకులు మరియు ఉపాధ్యాయులు, బంధుమిత్రులు శాలువాలు, పూలమాలలు, బహుమతులతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం, రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి,జడ్పీహెచ్ ఎస్ ఇ.రామా పురం హెచ్ యం కమాల్, జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, పుల్లారెడ్డి, సత్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యా యులు వీరాస్వామి,నాగేంద్రరావు, ఎస్టీయు కార్య కర్తలు, కలసపాడు, కాశినాయన ,బి.కోడూరు ,పోరూ మామిళ్ల, బి.మఠంమండలాలఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు,బంధుమిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత యుగాది క్యాలెండరు ఆవిష్కరించిన డిఎస్పి మురళి నాయక్

ప్రజాభూమి, పులివెందుల



శ్రీ విశ్వావసు నామ సంవత్సర త్రైతశకం 47 వ సంవత్సరం తెలుగు ఉగాది కాలెండర్ ,తూత్రిమత ఏకైక గురువు , ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి ,శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో పులివెందుల లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి పులివెందుల కమిటీ ఆధ్వ ర్యంలో సోమవారం డిఎస్పి మురళి నాయక్ ఆయన కార్యాలయంలోత్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించి న ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవ ద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత అన్నారు. తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవ ద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించ డం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక పులివెందుల కమిటీ అధ్యక్షు డు , సభ్యులు వరుణ్ కుమార్ ,మహి, కొండా రెడ్డి, గురుమూర్తి, మనోహర్ , రామాంజినేయులు, పోతులూరు లు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్స్ జేఏసీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన ఏపీ జేఏసీ బృందం



ప్రజాభూమి మార్కాపురం,
మార్కాపురం ఇటీవల స్వల్ప అస్వస్థకు గురై గుంటూరు కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది హృదయానికి సంబంధించిన రెండు సంట్స్ ను వేయించుకొని, మార్కాపురం పట్టణం లోని తమ నివాసం లో విశ్రాంతి తీసుకుంటున్న ఏపీ.బీసీ.ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్స్ జేఏసీ వైస్ చైర్మన్ నల్లభోతుల శ్రీనివాసరావు ను చైర్మన్ మాదాసు రంగనాయకులు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ దేవలూటి శంకర్,లెక్చరర్ అల్లూరయ్య,లెక్చరర్వెంకటేశ్వరరావు,ఎస్ టి యు స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు,ఉపాధ్యాయులు రమణ, ప్రదీప్,మీడియా సలహాదారు చిరంజీవి తదితరులు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్లు సూచించిన సూచనలు సలహాలు తప్పకుండా పాటించి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపిన ముస్లిం మైనార్టీలు




ప్రజాభూమి మార్కాపురం
మార్కాపురం కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే విరమించుకోవలని ముస్లింల డిమాండ్లి.ముస్లిం ప్రజల హక్కులను కాలరాసే విధంగా, విలువైన వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లిం లకు వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకోరావాలని ప్రయత్నాలు చేస్తుందని, ఈ చర్యలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరికిస్తుందని ముస్లిం సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మొట్ట మొదటి సారిగా ప్రతిపక్షలా అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా మొండిగా ఈ బిల్లును తీసుకోరావలనే బీజేపీ కుట్రలను మేం ఎట్టి పరిస్థితిల్లో అంగీకరించమన్నారు. యావత్తు దేశ ముస్లిం సమాజం ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల పోరాటం కొనసాగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తక్షణమే విరమించుకోవలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు ఈదుల్ ఫితర్ (రంజాన్) నమాజుకు ముస్లిం ప్రజలు నల్ల రిబ్బన్లు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కాపురం పట్టణ%శీ%లోని అన్ని మసీదుల ముత్తవల్లిలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయం కు బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డు.




ప్రజాభూమి గండేపల్లి.
గండేపల్లి మండలం సూరంపాలెం ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్ (%×జ×%) ఆధ్వర్యంలో నిర్వహించిన ఐ సి ఐ అల్ట్రా టెక్ అవార్డ్స్ 2024 లో ఆదిత్య విశ్వవిద్యాలయం బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డు గెలుచుకున్నట్లు ప్రో.ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవం మార్చి 28, 2025 న రాడిసన్ బ్లూ, విశాఖపట్నం లో జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమానికి ఐసీఐ కోఆర్డినేటర్ డా. ఎస్. గోవిందరాజన్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోఆర్డినేటర్ బి. రామ్‌సాగర్, విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. బి. రామ్మోహన్ రెడ్డి ఈ అవార్డు అందుకున్నందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, అధ్యాపకుల కృషి మరియు విద్యార్థుల అంకితభావం ఈ విజయానికి కారణమని తెలిపారు. ఆదిత్య విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడంతో ఆనందదాయకం అని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అల్ట్రాటెక్ మరియు ఐసీఐ విశాఖపట్నం నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆదిత్య విశ్వవిద్యాలయం ఐసీఐ చాప్టర్ అనేక సాంకేతిక కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు, పరిశోధన కార్యక్రమాలు నిర్వహించడంతో ఈ అవార్డును గెలుచుకోవడం సాధ్యమైంది డా.సతీష్ రెడ్డి తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ విజయదుర్గ అమ్మవారి కి భజన సామాగ్రి అందజేత.

ప్రజాభూమి గండేపల్లి.
గండేపల్లి మండలం మల్లేపల్లి కొత్తూరు లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఓబిలి శెట్టి బాలకృష్ణ దంపతులు భజన సామాగ్రి అందజేశారు. ఒక డోలక్, 9 జతల భజన తాళాలు, ఉగాది పర్వదినాన ఆలయానికి అందజేసి, అమ్మవారికి పట్టు చీర తెచ్చి, బాలకృష్ణ దంపతులు చేతులమీదుగా అలంకరించారు. భజన సామాగ్రి అందజేసిన బాలకృష్ణ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తినాని..!

### చంద్రగిరిఈద్గామైదానంలో ముస్లింసోదరులతో కలసిప్రార్థనలు చేసిన పులివర్తి వినీల్..

ప్రజా భూమి,చంద్రగిరి:
ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ (ఈద్ – ఉల్ – ఫితర్) శుభాకాంక్షలు తెలుపుతూ భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితెలిపారు. సోమవారం ఉదయం చంద్రగిరి ఈద్గా లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలోఎమ్మెల్యే పులివర్తి నానికుమారుడు పులివర్తి వినిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క ముస్లిమ్ సోదరులకురంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదేలాగా సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆయన తెలిపారు.



అదేవిధంగా షాది మహల్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.రంజాన్ పండుగ ఈద్–ఉల్–ఫితర్ అన్నది ముస్లిములు జరుపుకునే ముఖ్యమైన పండుగ అని, ఇది ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ నెలకు ముగింపు రోజు అని, సఖ్యతకు, త్యాగానికి ప్రతీక అని ముస్లిం సోదర సోదరీమణులు సుఖ సంతో షాలతో పండుగను జరుపుకోవాలని పులివర్తి వినీల్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షుడు ఎస్. గౌస్



బాషా, పల్లి నేని సుబ్రహ్మణ్యంనాయుడు,టిడిపి నాయకులు రమేష్ రెడ్డి, ప్రవీణ్ రాయల్,సక్కూరి ధనంజయ రెడ్డి, హుస్సేన్, మహమ్మద్ బాషా, మైనారిటీ ప్రెసిడెంట్ మన్సూర్, మునిరత్నం రాయల్, గురునాథం రెడ్డి,మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,రాజా రాయల్,డిస్ గోపి,వినోద్ రెడ్డి,శంకర్, సునీల్,మన్సూర్, మస్తాన్,కేకే మూర్తి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు, అభివృద్ధి వైఎస్ ఫ్యామిలీతోనే సాధ్యం

### - వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు తీర్చాలన్నా, అభివృద్ధి జరగలన్నా వైఎస్ ఫ్యామిలీతోనే సాధ్యమని వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రి హయాంలో పులివెందుల నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పులివెందులతో పాటు అన్ని మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పులివెందుల ప్రాంతం మరింత రెట్టింపు అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు కృషి చేశారని, వాటర్ గ్రిడ్ కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ లు ఏర్పాటు చేశారన్నారు. మిగిలిన 10 శాతం పనులు పూర్తి కాకుండా ఎన్నికల కోడ్ ఉన్నందున నిలిచాయని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో వేంపల్లె మండల ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని, కానీ ఈ కూటమి ప్రభుత్వంలో వేసవి ప్రారంభంలోనే తాగునీటి సమస్య రావడం శోచనీయమన్నారు. అంతేకాకుండా స్థానిక పంచాయతీ పరిధిలో ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ఇఓ సస్పెండ్ అయిా నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికీ సమర్థవంతమైన ఇఓ ని నియమించలేక పోయారని టిడిపి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. మురికి కాలువలు శు



భ్రం చేయలేక.. ఏక్కడ వేసిన చెత్త అక్కడే దాపురించిందన్నారు. దీంతో దోమల బెడద ఎక్కువై ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. గతంలో నిలిచిన రోడ్ల పనులు కావచ్చు, ఆర్టీసీ బస్టాండ్ కావచ్చు, రైతు బజార్ కావచ్చు ఇలా అనేక వాటిపై దృష్టి సారించి.. ప్రజలకు ఇబ్బంది లేకుండా పాలన చేయాలని సూచించారు. అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, వైఎస్ఆర్సీపీ మండల ఉపాధ్యక్షుడు మునీర్, వైఎస్ఆర్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కటిక చంద్రశేఖర్, కసిరెడ్డి ఆది, దివాకర్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్..!

### -ముస్లీం సోదరులకు అల్లా దీవెనలు అందాలి..
### -రంజాన్ వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..

ప్రజాభూమి, చంద్రగిరి:



రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని చంద్రగిరి ఈద్గా మైదానంలో సోమవారం జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



మాట్లాడుతూ.. రంజాన్ పండుగ హిందూ,ముస్లింల ఐక్యతకు ప్రతీకగానిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఇలాంటి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. నెల రోజుల పాటు ఉపవాసాలు చేపట్టి పవిత్ర మనస్సుతో అల్లాను ధ్యానించడం శుభ పరిణామం అన్నారు. రంజాన్ మాసం పవిత్ర మాసంగా పరిగణించే ముస్లీం సోదరులకు మంచి జరగాలని,ఆకుటుంబాలకుఅల్లాదీవెనలుఅందాలని మనస్ఫూర్తిగాకోరుకుంటున్నాననిచెప్పారు.అంతకుముందుముస్లీంమత గురువుల ఆశీస్సులు తీసుకున్న మోహిత్ రెడ్డి ప్రార్థనలు పూర్తి చేసుకున్న ప్రతి ముస్లీం సోదరునితో కరచాలనం చేస్తూ ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకొట్టాల చంద్రశేఖర్ రెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,మస్తాన్,జార్ బహర్,మాధవ రెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కోటీశ్వరరెడ్డి,సిద్ధిక్ భాషతోపాటు వైకాపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు న్యాయం చేయాలి -సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య


ప్రజాభూమి, వేలేరుపాడు
పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన నష్టపోతున్న కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. మండలంలో పలు గ్రామాలలో సోమవారం సిపిఐ ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ఈపోలవరం ప్రోజెక్టును 45.72 కాంటూర్ పరిధిలో నిర్మించటంతో పాటు ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేయాలన్నారు. పోలవరం నిర్వాసితులను మండలం మొత్తం యూనిట్గా తీసుకుని ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరించాలన్నారు. నిర్వాసితులకు పూర్తి పరిహారం అందించడంతో పటు పునరావాస ప్రాంతంలో ఉపాధి చూపించాలన్నారు. గోదావరి ముంపు ప్రాంతాలలో వరదలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రోజు రోజుకు నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకమును త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు, నూజివీడు నియోజకవర్గంలో పేద ప్రజలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వన సంరక్షణ సమితులకు కేటాయించిన భూములలో సమితి సభ్యులకు హక్కు కల్పిస్తూ పత్రాలు ఇవ్వాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇంటి స్థలం అర్హులైన పేదలకు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే 5 లక్షల




రూపాయలు కేటాయించాలన్నారు. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం పట్టణాలలో ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్ళను డీ.డీ లు కట్టిన లబ్ధిదారులకు స్వాధీన పరచాలన్నారు.జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. కోనేరు రంగారావు భూకమీషన్ సిఫార్సులను అమలు చేసి భూమి లేని నిరుపేదలకు అటవీ, బంజర్లు, మిగుల భూములు ఇతర ప్రభుత్వ భూములు సాగు భూములుగా పంపిణీ చేయాలన్నారు. పేద కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు గుర్తించి వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వసంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, బాడిశ రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, కురిమల వెంకటేశ్వర్లు, తాటి దుర్గారావు, కట్టి రాంబాబు, కారం కుమారి, కారం రాజమ్మ, మిరియాల శివ, మిరియాల రాము పాల్గొన్నారు

## మలబార్ గోల్డ్ కు రాష్ట్రంలో ఒక ప్రత్యేకత వుంది

ప్రజాభూమి అమలాపురం మార్చి 31.
అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ భారతదేశ మార్కెట్లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు ఉగాది సందర్భంగా. ఆదివారం అమలాపురం కేఎన్ఎఫ్ రోడ్ లో కొల్లూరి గున్నయ్య కుచెందిన భవనంలో ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ జ్యువెలరీ షోరూం ను మంత్రి వాసంశెట్టి సుభాష్ లాంచనంగా ప్రారంభించారు. షాపులోని వివిధ విభాగాలను ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు యానాం మాజీ మంత్రి మల్లాది కృష్ణారావు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు మరో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ లు ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూబంగారం వజ్రాలు నాణ్యత మన్నికకు బహిరంగ మార్కెట్లో అన్ని కంపెనీల మోడల్స్ పోటీనిస్తున్నాయని కొనియాడారు అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ గోల్డ్ మార్కెట్ లో రాష్ట్రంలో మలబార్ గోల్డ్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు బంగారం కొనుగోలు దారులు మలబార్ వజ్రభరణాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి కొనుగోలు చేస్తారని అన్నారు వ్యవసాయ ప్రధానమైన పట్టణంలో మలబార్ గోల్డ్ షోరూం ను ఏర్పాటు చేయటం ముదవహం అన్నారు ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ అమలాపురం పట్టణంలో అనేక గోల్డ్ షోరూంలు ఏర్పాటు చేస్తున్నారని వీటిలో మలబార్ గోల్డ్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు కస్టమర్లు కూడా ప్రత్యేకంగా ఉంటారని షోరూమ్ మంచి



విజయాలు సాధిస్తుందని ఆయన ఆకాంక్షించారు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న గోల్డ్ షోరూమ్లలో మలబార్ గోల్డ్ సుదీర్ఘకాలంగా గోల్డ్ మార్కెట్ లో మన్నుతోందన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్సి బొమ్మి ఇజ్రాయిల్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అముడా చైర్మన్ అల్లాడి స్వామి నాయడు గంధం పళ్లంరాజు, భవన యజమాని కొల్లూరి చినబాబు, , మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి ఎమ్మెల్సీ ఏడిద శ్రీను, గండి స్వామి, కల్వకొలను తాతాజీ, నల్లా విష్ణు, ,వైసీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీను, చిట్టూరి పెదబాబు, మట్టపర్తి నాగేంద్ర, దొమ్మేటి రాము, గోవాల రాజేష్, మున్సిపల్ కమిషనర్ కేవీవీఎస్ రాజు, మాజీ చైర్మన్ చిక్కాల గణేష్ ఆశెట్టి ఆదిబాబు తిక్కిరెడ్డి నేతాజీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి మాజీ జెడటిసి అధికారి జయ వెంకటలక్ష్మి , మల్లుల పొలయ్య. వరద సూరిబాబు కౌన్సిలర్ల గండి హరిక స్వామి దొంగ సుధారాణి చిన్న, ఒంటెదు వెంకన్న నాయుడు మరియు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు పట్టణ ప్రముఖులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ మేనేజ్మెంట్ టీం శ్రీ సిరాజ్ పీకే రిటైల్ హెడ్ – రెస్ట్ ఆఫ్ ఇండియా, శ్రీ పెబిన్ కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్ జోనల్ హెడ్, శ్రీ అబిన్ గారు అమలాపురం బ్రాంచ్ హెడ్, వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677